Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, MONDAY, 28-9-42 * No. 166

315463

నిజమైనఅధికారంగలజాతీయప్రభుత్వము

ప్రతిష్టంభన నివారణకు సాధనము

ఇందుకు జిన్నాగారు తన పలుకుబడి నుపయోగింపవలెను

ముస్లింలీగు నాయకునకు బొంబాయి మహమ్మదీయ ప్రముఖుల విజ్ఞప్తి

"ఉపద్రవకరమగు ప్రస్తుత ప్రతిష్టంభనమును నివారించుటలో జిన్నాగారు తనకు గల నొప్పలకుబడి నుపయోగింపవలెననియు వెంటనే కాంగ్రెస్-లీగు ఐకమత్య మేర్పడుట అత్యవసరమనియు విదేశీయుల దండయాత్రను ప్రతిఘటించి భారతదేశమును రక్షించుటకుగాను తాత్కాలిక జాతీయప్రభుత్వ మేర్పరుచు టత్యావశ్యకమని స్థానిక ముస్లిం లీగు సభ్యులును, ఇతర మహమ్మదీయ నాయకులును కలిసి ముస్లిమ్‌లీగు అన్యక్షుడగు జిన్నాగారి కొక విజ్ఞాపనము సమర్పించియున్నారు.

విజ్ఞాపనములో ఈ క్రింది విధముగా గలదు:—

నికరమైనట్టియు, ప్రజలకు జవాబుదారీ వహించునట్టి తాత్కాలిక జాతీయ ప్రభుత్వ మేర్పడనిది ప్రస్తుత ప్రతిష్టంభనము తొలగదని అందరికి స్పష్టముగా తెలిసియేయుండును. ఇట్టి ప్రభుత్వమునకు ప్రజలతో డ్వాటు, నిజమైన అధికారములు నుండవలెను. ఇట్టి తాత్కాలిక ప్రభుత్వ మేర్పడుటకు హిందూ మహమ్మదీయ సఖ్యత ప్రథమావశ్యకము. ఈ మహోపమసమయమునందు గూడ కాంగ్రెసుకును, ముస్లిమ్ లీగుకును కలిగిన విభేదము తొలగకుండుటను నన్నప్పటికి, ఐకమత్య మెన్నటికి కలుగదని తలచువారితో మేమెన్నటికి నేకీభవింపము. ఐకమత్యము కలుగదని చెప్పుచో, స్వాతంత్ర్యమే లభింపదని చెప్పినట్లగును.

ముఖ్యవిషయములలో అభిప్రాయభేదము లేదు

ఇందుకు గొప్ప ప్రతిబంధక మున్నమాట నిజమే. కాని అత్యంత ప్రాముఖ్యము వహించు విషయములలోను, వెంటనే పరిష్కారము కావలసిన విషయములలోను రెండు సంఘములవారికి చాలవరకు ఏకీభావము కలదు. ఈ ఏకీభావము నాధారముగా గైకొని, ఉభయపక్షముల వారును పరస్పర సద్భావముతోను, ఇచ్చి పుచ్చుకొను భావముతోను వ్యవహరించుచో ముఖ్యసమస్యలన్నియు పరిష్కారమై, ఐకమత్యము కలుగుననుట నిస్సంశయము.

జిన్నాగారి కర్తవ్యము

కాంగ్రెసు అక్రమసంస్థగా ప్రకటింపబడినది. కాంగ్రెసు మహానాయకులందరు చెరసాలలలోనున్నారు. ప్రస్తుత ప్రతిష్టంభన నివారణకు అత్యంతము తోడ్పడగలవాడు జిన్నాగారనియే మేము నమ్ముచున్నాము. 10 కోట్ల భారత మహమ్మదీయుల రాజకీయ, ఆర్థిక, వైజ్ఞానిక, మతహక్కులకు రక్షణయుండవలసినచో మహమ్మదీయులకు స్వయంనిర్ణయాధికార ముండవలెనని జిన్నాగారు చెప్పుమాటలతో మేమేకీభవించుచున్నాము. చాల ఉపద్రవకరమగు ప్రస్తుత ప్రతిష్టంభనము తొలగించుటలో తనకుగల మహత్తరమైన పలుకుబడిని జిన్నాగారు ఉపయోగింపవలెనని మేమాయనను ప్రార్థించుచున్నాము. వారి నిరతిశయ సామర్థ్యమునందు మాకు సంపూర్ణమగు నమ్మకము కలదు. ఈ మహాకష్టసమయమునందు ఆయన సమాచితముగా ప్రవర్తించి, దేశమంతటియొక్కయు, ప్రపంచముయొక్కయు కృతజ్ఞతకు పాత్రుడగునని మేము నమ్ముచున్నాము.

నాయకులను విడుదల చేయవలెను

కాంగ్రెసు, లీగు ఐకమత్య మవసర మని చెప్పిన మీదట, గాంధిమహాత్ముని కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులను వెంటనే విడుదల చేయవలెనని విజ్ఞాపనము చేసినవారు ప్రభుత్వమువారిని, ప్రార్థించుచున్నారు. కాంగ్రెసు నాయకులను విడుదల చేయుచో వెంటనే రాయబారములు ప్రారంభమగుటకు వీలుండు నని వారు తెలుపుచున్నారు.

జనసమూహములు గావించిన దౌర్జన్యములను ఖండించిన మీదట ప్రభుత్వమువారు గైకొన్న చర్యలు విజ్ఞాపనయందు విమర్శింపబడినవి. (అ. ప్రె.)

మహాసంగ్రామం ముందున్నది

జర్మని విదేశాంగమంత్రి రిబ్బెన్‌ట్రాపు హెచ్చరిక

ఆక్సిస్ రాజ్యాల ఒడంబడిక వార్షికదినం - సందేశాలు

లండను, సెప్టెంబరు 26:—

నేడు శనివారం నాడు జర్మను రేడియోలో జర్మను విదేశాంగమంత్రి యగు రిబ్బెన్‌ట్రాపు అక్షరాజ్యాల త్రిపక్షపు ఒడంబడిక రెండవ సాంవత్సరికోత్సవ సందర్భమున ఉపన్యసించుచు ఇట్లు చెప్పెను:—

మనము శ్రమపడి యుద్ధాలుచేసి జయించిన రాజ్యాలనుగూర్చి తగాదాచేయుచున శత్రువు పోరాటం సాగింపనున్నాడు. మనకు పెద్దయుద్ధము లింకను ముందున్నవి.

అక్షరాజ్యాల మైత్రి అభేద్యమైనది

కవుంటు కియానో ప్రసంగము

అక్షరాజ్యాల (జర్మనీ, ఇటలీ, జపానుల యొక్క) త్రికూట మైత్రిపత్రము వ్రాసి కొనబడినవాటి రెండవవార్షికోత్సవదినమున ఇటలీ విదేశాంగమంత్రి యగు కవుంటు కియానోగారు రేడియోలో ప్రసంగించుచు ఇట్లు చెప్పిరి.

విజయము సాధించవలెననే స్థిరసంకల్పంతోను, ఏ యున్నతాదర్శములకొరకు తాము పోరాడుచున్నామో ఆ యున్నతాశయములు తప్పక సిద్ధించునన్నే స్థిర విశ్వాసముతోను, యీ సాంవత్సరికోత్సవమును మేము జరుపుచున్నాము. గత కొలదిసంవత్సరములలో ఇటలీ, జపాను, జర్మనీ, అను మూడు రాజ్యములను నూతన ప్రపంచవ్యవస్థను నిర్మించుటకు కారణభూతముగా కృషి చేయుచున్నవి. ఈ మూడు అక్షరాజ్యాలకృషిలో బల్గేరియా, క్రోషియా, రుమేనియా, స్లోవేకియా, హంగరీ రాజ్యములుకూడా సహాయము చేయుచున్నవి. విజయమును సాధించుటకు తోడ్పడుచున్నవి.

జపాను విదేశాంగమంత్రి సందేశము

జపాను విదేశాంగమంత్రియగు టోగోగారు యీ క్రిందిరీతిగా సందేశమును పంపెదరని రోము రేడియోలో ప్రకటింపబడెను. యీ యుద్ధము బ్రిటనుతోను, అమెరికాతోను, వాటిని ఆశ్రయించుకొనియున్న ఉపగ్రహములవంటి ఆశ్రిత రాజ్యాలతోను సాగింపబడుచున్నది. జర్మనీ, ఇటలీ, జపాను అను మూడు అక్షరాజ్యాలున్నూ త్రికూటపత్రము నొకదానిని వ్రాసికొన్నప్పుడు యీ సంగ్రామమును ఐరోపాఖండంలోను, తూర్పుఆసియా ప్రాంతములలోను మాత్రమే సాగింపవలసినయు ప్రపంచములోని మిగిలిన ఖండములలోకి విస్తరింపజేయరాదనియు సంకల్పింపబడెను.

స్వతంత్ర ఫ్రెంచి పక్షమును రష్యా గుర్తించుట

మాస్కో, సెప్టెంబరు 28:—

జనరలు డిగాలుగారి స్వతంత్ర ఫ్రెంచిపక్షమును రష్యా ప్రభుత్వము గుర్తించినది.

ఫ్రాన్సుకు, ఈ స్వతంత్ర ఫ్రెంచిపక్షమే ప్రతినిధి యని రష్యాప్రభుత్వ మంగీకరించెను.

మాల్టాపై విమానదాడి

లండన్, సెప్టెంబరు 27:—

మాల్టావద్దనున్న కూరిగూడు అను దీవి పట్ల ఒక శత్రువిమానం పడగొట్టబడెను.

వేసవివరకు ఆగిన ఆలస్యమగును

వెంటనే రెండవరంగము ప్రారంభించవలెను

బ్రిటను అమెరికాలకు వెండల్‌విల్కీగారి విజ్ఞప్తి

జీవితావసరములు లేకున్నను విజయసాధనకై దృఢసంకల్పము

గావించుకొనిన రష్యనుల ప్రశంస

మాస్కో, సెప్టెంబరు 26:—

వైట్‌హౌసువరకు ఆగిన చాలా ఆలస్యమగును కనుక బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు వెంటనే రెండవరంగం ప్రారంభించి రష్యా వైపు జర్మనుల వత్తిడి తగ్గించవలెనని, అమెరికా సంయుక్తరాష్ట్ర అధ్యక్షులగు రూజ్వెల్టుగారి ప్రత్యేకప్రతినిధిగ రష్యాకువచ్చిన వెండల్ విల్కీగారు వ్రాతపూర్వకమైన ప్రకటన చేసిరి.

విల్కీగారు తమ ప్రకటనను విదేశపత్రికల విలేఖరుల కందజేసిరి. ఆ ప్రకటనలో ఇంకను ఇట్లు తెలిపిరి:—

రెండవ రంగం అత్యవసరం

మన సైనికాధికారులు ఎంతో త్వరగా బ్రిటనుసంయుక్తరాష్ట్రములు యూరోపు పశ్చిమభాగములపై దండెత్తి జర్మనీకి అటు పైపున దన్నికల్పించి ఆనైపుకు కొన్ని జర్మనుసేనలను మళ్లునట్లుచేసి, రష్యా పై జర్మనుసేనలవత్తిడి తగ్గించవలెను. ఈవిధముగా రెండవరంగం ప్రారంభించుకార్యం పైవేసవివరకు ఆలస్యము చేసినచో ప్రయోజన ముండదు. మన సైనికాధికారులలో కొందరికి, ఈప్రధానావశ్యకత, బోధపరచినగాని తెలియునట్లు లేదు.

దినం, వెయ్యి విమానములు జర్మనీపై దాడివెడలవలెను

మిత్రమండలి విమానములు జర్మనీపై సలిపిన దాడులు జర్మనుప్రజల ధైర్యమును ఏరీతిగా చెదరగొట్టినవో రష్యనుగూఢచారులు కనుగొనిన సంగతులవల్ల స్పష్టముగా తెలియవచ్చినది. బ్రిటనునుండి ప్రతిరాత్రి వెయ్యివిమానములు బయలుదేరి జర్మనీపై బాంబులు కురిపింపవలెనని రష్యా పెంచుచున్నది.

రష్యాకు కలిగిననష్టం

ఇంతవరకు యుద్ధములో మరణించినటువంటి, గాయపడినటువంటి, తిరిగి రానటువంటి రష్యనుసైనికులసంఖ్య 50 లక్షలకు తగ్గదు. జర్మనులు జయించిన రష్యాభాగంలో, 6 కోట్ల మంది రష్యనులు బానిసలైయున్నారు.

రష్యాకు ముఖ్యవస్తువుల కొరత

ఈ వలి కాలంలో రష్యా కుతిండి చాలదు. కఱవుకాలముకన్న అన్యాయముగా నున్నది. కొన్ని కోట్ల గృహములలో పొయ్యిలో నిప్పంటించుటకు కావలసినవంట చెఱుకుగాని, కిరసనాయిలుగాని లేవు. సైనికులకును యుద్ధ పరిశ్రమలలో పని చేయు కార్మికులకు తప్ప ఇతరులకు కట్టుకొనుటకు బట్టలేదు. చికిత్సకు కావలసిన మందులు శస్త్రసామగ్రి లేనేలేవు. ఐనప్పటికిని రష్యనులలో నొక్కరైనను శత్రువుకు లొంగవలెననుట లేదు. వారికి కావలసినది విజయము: మరణమునకైనను సమ్మతింతురు గాని అపజయమును అవమానమును భరింపరు, విజయములభించు ననుమాట ప్రతివానినోటినుండి వినబడుచున్నది.

కన్నులార సర్వము తిలకించితిని

నేను చెప్పిన పై విషయములన్నియు స్వయముగా చూచిన సంగతులపైన ఆధారపడినవి. రష్యాలో నేను ఏమేమి చూడగోరితిరో వాటిని దాపరికము లేకుండ రష్యా ప్రభుత్వము నన్ను చూడనిచ్చెను.

రష్యా ప్రజల దీక్ష

రష్యాలో జరుగుచున్నయుద్ధము రష్యను ప్రజల యుద్ధ మనుమాటకు అర్థమును స్థితింపితిరా? హిట్లరుతత్వమును నాశనము చేయుటకు రష్యనుప్రజలు ప్రతినబూనిరి. వారు పడిన కష్టములు, పడవలసియున్న కష్టములు అపరిశుద్ధుల హృదయమును కదింపగలవు. లక్షలకొలది రష్యను స్త్రీలు 8 ఏళ్లు, 10 ఏళ్లపిల్లలతో కలసి సైనికులకు కావలసిన ఆయుధ సామగ్రి ఫ్యాక్టరీలలో తయారుచేయుచున్నారు. పొలములలో ఆహారపదార్థములను పండించుచున్నారు. దేహసౌష్ఠవము గల ప్రతి రష్యా దేశీయుడు సైన్యములో చేరి ఆయుధము ధరించియున్నాడు, లేదా, ఫ్యాక్టరీలలో చేరి ఆయుధములు చేయుచున్నాడు. ఈచలికాలమును గడపవలసిన రష్యాస్థితి ఈ విధముగా నున్నది. ఎంత దుస్థితిలో నున్నను, శత్రువుతో సంధిచేసికొందము- అని ఆదేశములో ఒక్కడైనను అనటంలేదు.

రష్యాకు చేయవలసిన సహాయం

వీలైనంతత్వరలో రెండవరంగం ప్రారంభించుట మనము రష్యాకు చేయదగిన ప్రధాన సహాయము. ఇది కాక మనము చేయవలసిన ఇతర సహాయము కలదు. మనము ఎక్కువగా తయారుచేసిన నావలమీద విమానములను టాంకులను ట్రక్కులను ఎక్కించి రష్యాకు ఎడతెరిపి లేకుండ రవాణా చేయవలెను. అంతేకాక ఆహారపదార్థములు కూడ పంపవలెను. లేకున్న రష్యనులు తిండిలేకుండ మలమల మాడిపోవుదురు. రష్యను సైనికునికి సింహపరాక్రమమున్నను తిండిలేకుండ ఏ విధముగా పోరగలడు? గాయపడినవారికి చికిత్సజరుగనిమిత్తం మందులు హేరాళముగా పంపవలెను. బ్రిటను నుండి విమానతండములను కొనిపోయి బాంబులు వర్షించి జర్మను పట్టణ విధ్వంసమునకు పూనుకొనుట చాలా అవసరము. ఇంత చేసిననుకూడ, హిట్లరు తత్వవినాశమునకు గాను రక్తము ధారపోయుచున్న రష్యనులకు మనము ఇంకను ఋణపడియే యుందుము. అమెరికా తనను రక్షించునని రష్యా గంపంతఆశపెట్టుకొని యున్నది. ఆ ఆశను వ్యర్థపరచరాదు. రష్యా చేయుచున్నయుద్ధము మనయుద్ధము. స్టాలిన్‌గ్రాడులో రష్యనులు జర్మనులను నురుమాడుచున్నారనగా, ఇంకొక రంగంలో మనను ఎదుర్కొనగల జర్మనుల సంఖ్యత స్థగుచున్నదన్నమాట."

విల్కీగారు చైనావచ్చుట

చుంకింగు, సెప్టెంబరు 27:—

విల్కీగారు నిన్న స్టాలిను గారితో విందారగించి రష్యాలో తమ సంచారమును ముగించిరి. వారు రష్యానుండి బయలుదేరి చైనావచ్చిరి. సింకియాంగులో దిగిరి.

విజ్ఞాన స్వాతంత్ర్యము

ఐక్యతకు శ్రేష్ఠమగు మార్గము

అధికసంఖ్యాకులపాలన జాతి మత భాషా విషయాలకు వర్తింపకూడదు

పాకిస్థాన్‌కు డాక్టరు ముఖర్జీగారి ప్రత్యామ్నాయసూచన

లక్నో, సెప్టెంబరు 26:—

లక్నో విశ్వవిద్యాలయమునకు చేరిన డా॥ రాధాకుముదముఖర్జీ గారు నేడు సాయంకాలము లక్నోలో జరిగిన విలేఖరుల సభలో ఉపన్యసిస్తూ యీలాగు చెప్పారు:—

"వివిధమతముల విజ్ఞాన స్వపరిపాలనము పాకిస్థాను స్కీముకు ప్రతినిధి. దేశములో అవస్థంభనము కలుగుటకు పాకిస్థాను స్కీమే ముఖ్యకారణము. ఈ విషయములో ముస్లిం లీగువారికిన్నీ కాంగ్రెసువారికిన్నీ భిన్నాభిప్రాయాలు పూర్తిగా కలిగాయి. "ముస్లిములలో అత్యధికసంఖ్యాకులు యే ప్రాంతములో నైనా పాకిస్థానుకు అనుకూలముగా వోటు చేసినట్టయితే ఆప్రాంతంలో పాకిస్థాను ఏర్పరచబడును." అని నేడే ఖరారు చెయ్యవలెను.- అని ముస్లింలీగువారు కోరారు. "జిన్నాగారికి పాకిస్థాను విషయములో సంపూర్ణమైన పట్టుదల యున్నయెడల అఖండ హిందూస్థాను విషయములో నాకు సంపూర్ణమైన పట్టుదలయున్నది" అని గాంధి మహాత్ముడు చెప్పాడు. అఖండ హిందూస్థానీ సిద్ధాంతమువల్ల కాంగ్రెసువారికి గట్టిపట్టుదల వుండుటవల్లనే అవస్థంభనము యేర్పడ్డది.

రష్యావారు విభేదాలు పరిష్కరించుకొనిన విధము

రష్యాదేశములో సాంఘిక విషయములలో యింకా చాలా అధికమైన కష్టముతో కూడిన సమస్యలు చెనుక యేర్పడ్డాయి. రష్యావారు ఆ సమస్యల నన్నిటిని శాంతముగాను సంపూర్ణముగాను పరిష్కరించారు. అందువల్ల అన్ని సంఘములవారికిన్నీ సంతృప్తి కలిగింది. భిన్నమతములకున్ను భిన్నసంఘములకున్ను చేరిన 27 తెగల ప్రజ లందువల్ల మనః పూర్వకముగా సోవియటు యూనియనులో చేరారు. ఇండియాలో హిందువులకు ముస్లిములకు యిప్పుడున్న విభేదములకంటె చాలా అధికమైన విభేదము లేయీ 27 తెగలవారికి వున్నాయి. "ప్రతి సంఘమునకున్ను ప్రతి మతమునకున్ను సంపూర్ణమైన విజ్ఞాన స్వాతంత్ర్యమున్నది" అని రష్యా సోవియటు యూనియను వారు నిర్ణయించుటవల్ల నే యీ 27 తెగలవారికిన్ని సంపూర్ణమైన సంతృప్తియున్ను సామరస్యమున్ను కలిగాయి. రష్యాలో ప్రజలకందరికిన్ని సమానమైన జాతీయభావమున్ను, పౌరసత్వమున్ను సమగ్రమైన యీ సిద్ధాంతమువల్లనే కలిగాయి. వానిలో శాశ్వతమైన యైకమత్యము దీనివల్ల నేకలిగింది. అందువల్లనే రష్యాలో ప్రజలందరున్ను యిప్పుడు అత్యధికమైన దేశాభిమానముతో మాతృదేశస్వాతంత్ర్యమును నిలువబెట్టుకొనుటకు శత్రువులతో మిక్కిలి ప్రశంసనీయముగా పోరాడగలుగుతున్నారు.

(3-వ పేజి చూడుడు)

నాయకుల వదల వలెను

కాంగ్రెసుపై నిషేధం రద్దుచేయవలెను

పరిపాలనాధికారం ప్రజలవరం బనర్హవలెను

కిసానుసంఘం తీర్మానాలు

బొంబాయి, సెప్టెంబరు 27:—

"భారత సమస్యా పరిష్కారానికి క్రిప్స్ ప్రణాళికే చివరిమాటగా పరిగణించరాదనీ, నిర్బంధవిధానం ద్వారా కాంగ్రెసునూ, ప్రజలనూ అణచివేయటానికి చేసే ప్రయత్నాలన్నీ విఫలమై తీరుతాయనీ కేంద్ర కిసాన్ సంఘంవారు బ్రిటిషు ప్రభుత్వంవారిని హెచ్చరిస్తున్నారు. రోజురోజుకు మనకి క్లిష్టమవుతూవుండే ఈ విషమపరిస్థితిని తప్పించటానికి ప్రభుత్వంవారు చేయవలసిన దొక్కటే: గాంధిమహాత్ముణ్ణి తక్కిన కాంగ్రెసు నాయకులనూ విడుదల చెయ్యాలి. కాంగ్రెసుపై నిషేధం తొలగించాలి. సర్వాధికారము కలిగినట్టిన్నీ, మిత్రరాజ్యాలతో సహకారం చేస్తూ దేశరక్షణకూ, దేశస్వాతంత్ర్యానికీ ప్రజలను ఆయత్తపరచగల జాతీయప్రభుత్వ స్థాపనకుగాను పక్షిపాలనాధికారాన్ని కాంగ్రెసుయొక్క తక్కిన రాజకీయపక్షాల యొక్కపరం చెయ్యాలి."

27 తేదీ బొంబాయిలో సమాప్తమైన కేంద్రకిసాన్ సంఘ సమావేశంలో పైవిధంగా తీర్మానింపబడింది. దేశంలో చెలరేగిన దౌర్జన్యాన్ని ఖండిస్తూ, ప్రజలకే నష్టదాయకమైన ఈ దౌర్జన్య విధానంనుంచి విరమించుకోవలసిందిగా ప్రజలనూ కిసానులనూ కోరుతూ తీర్మానించారు.

ప్రజలఆగ్రహం - ప్రభుత్వవిధానం

దేశంలోజరిగిన రాజకీయ సంఘటనలను పేర్కొన్న తరువాత తీర్మానం ఈవిధంగా సూచిస్తున్నది. "కాంగ్రెసు నాయకులనూ, ప్రచారకులనూ వందలతరబడి నిర్బంధించటంవల్ల ప్రజలలో అపరిమితమైన ఆగ్రహము కలిగినది. అనేకమైన ఆర్డినెన్సుల ద్వారా ప్రజాభిప్రాయ ప్రకటనను నిషేధించి, అనేకమైన నేరాలకు మరణశిక్షనూ, కొరడాదెబ్బల శిక్షనూ విధిస్తామని భయపెట్టి ప్రజల అభ్యర్థనని, ఆగ్రహాన్ని అణచివేయటానికి సంకల్పించారు.

ప్రజలు దౌర్జన్యానికీ, విధ్వంసక చర్యలకూ గడంగుటను కిసాను సంఘంవారు చాలా విచారిస్తున్నారు. వీటివల్ల ఘోరమైన ప్రతీకారాలు జరగటమూ, దేశభద్రతా, దేశసంరక్షణ భంగపడటమూ, అరాజక పరిస్థితు లేర్పడటమూ సంభవిస్తుంది. ఈ పరిస్థితులను శత్రుగూఢచారులు తమ దుష్టకార్యాలకుగాను వుపయోగించుకొంటారు.

"చర్చిల్, ఎమెరీగార్లు మధ్య చేసిన ప్రసంగాలు పరిస్థితులను మరింత విషమింపచేసినవి. ప్రస్తుత రాజప్రతినిధి కార్యనిర్వాహక వర్గానికి దేశంలో మూడింట రెండువంతులు ప్రజలయొక్క తోడ్పాటు వున్నదనటంకంటె విపరీతమైన విషయం వుండదు. అధికారాన్ని ప్రజాయత్తం చెయ్యటానికి యెప్పటివలెనే సాంఘిక విభేదాలను ఒక సాకుగా చూపిస్తున్నారు.

ప్రజలలోనూ, కిసానులలోనూ తీర్మానాన్ని వివరిస్తూ ప్రచారం చెయ్యటానికి కేంద్రకిసాన్ సంఘంవారు నిర్ణయించారు. యిందు ముఖ్యమైన అంశాలు ఏమనగా, గాంధిమహాత్ముని, కాంగ్రెసు నాయకులనూ విడుదలచేయమని కోరటమూ, జాతీయాశయాన్ని బలపరచటమూ, కాంగ్రెసుకు ప్రతికూలమైన లేక జాతీయతకు విరుద్ధమైన పథాన్ని లేవదీయటానికై ప్రభుత్వంవారు చేసే ప్రయత్నాన్ని భంగపరచటమూ ఈ మొదలైనవి. గ్రామసీమల్లో శాంతిని చేకూర్చి, దౌర్జన్యకారకులగూ, అరాచక ప్రోత్సాహకులనూ ప్రజలనుండి వేరుపరచటానికి కూడా కేంద్ర కిసాన్ సంఘంవారు తీర్మానించిరి.

రాణీగారి ఆస్వస్థత

లండను, సెప్టెంబరు 27:—

రాణీగారికి గతవారందినముల నుండియు దగ్గు అపరిమితముగా వచ్చుచున్నది. బకింగుహాం రాజమందిరములో పక్కమీద నుంచి లేవడంలేదు. కొంచెం కొంచెంగా స్వస్థతకలుగుచున్నది. ఇంకొక మూడువారాల వరకు ఆమె నిత్యకృత్యములను నిర్వహింపజాలదు.

జర్మనీపై బ్రిటిషువిమానదాడి

బర్లిను, సెప్టెంబరు 27:—

గత రాత్రి బ్రిటిషు విమానాలు జర్మనీ ఉత్తరకోస్తాప్రాంతములమీదకు దాడి జేయవలెనని జర్మను రేడియోలో వార్త ప్రకటింపబడెను.

బ్రిటను, అమెరికా ప్రతీకారసన్నాహములు

జపాను ప్రధాని హెచ్చరిక

టోకియో, సెప్టెంబరు 26:—

నేను శనివారం, జపాను ప్రధాన మంత్రియగు టోజోగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి. బ్రిటిషువారును, అమెరికావారును మనపై ప్రతీకార, యుద్ధసన్నాహములను సాగించుచు ఎదురుదెబ్బకొట్టుటకు విజృంభించుచున్నారు యుద్ధముయొక్క నిజస్వరూపము మున్ముందు ప్రత్యక్షము కాగలదు.

ఈ క్రింది విషయములను జపాను ప్రజలు ముఖ్యంగా జ్ఞప్తియందుంచుకోవలెనని హెచ్చరించుచున్నాను:—

(1) గుండెనిబ్బరమును పౌరుషరోషములను విజయకాంక్షను విడనాడవద్దు. (2) ఆరోగ్యమును వృద్ధిచేసికొనవలెను. (3) శత్రు విమానములను పడగొట్టుటకు విమానఘ్న యుద్ధతంత్రములో నిరంతర సాధకము చేయండి. (4) యుద్ధ సామగ్రుల ఉత్పత్తి వృద్ధిచేయవలెను. (5) విద్రోహులను గూఢచారులను మెలకువగా కనిపెట్టుచుండవలెను. (6) యుద్ధములో పోరాడుచున్న సైనికుల కుటుంబములను రక్షించవలెను.

అల్జీరియాలో ఫ్రెంచి విమాన ప్రమాదం

విచీ, సెప్టెంబరు 28:—

అల్జీరియానుండి కాసాబ్లాంకాకు పోవుచుండిన ఫ్రెంచి రహదారి విమానం అల్జీరియాలోని బ్లీడాలో ప్రమాదవశాన క్రిందపడి దగ్ధమయ్యెను. 25 మంది ప్రయాణీకులు కాబోలు చనిపోయిరి.

భారత స్వాతంత్ర్య వాంఛ

బాధ్యతా విరహితమగు కోర్కెయట

అమెరికా పత్రిక వ్యాఖ్య

న్యూయార్కు, సెప్టెంబరు 25:—

చైనావారు జపానువారి పెట్లు ప్రతిఘటించుచున్నారో, భారతీయులు గూడ నట్లే జపానువారి నెదిరించుటకు గాను వెంటనే భారతదేశమునకు స్వాతంత్ర్య మెుసంగవలెను వాదము "బాధ్యతా విరహితమైన వాద"మని అమెరికను మాస పత్రిక 'అట్లాంటికు' నేటి సంచికలో వ్రాయుచున్నది. "జపాను దండయాత్ర పెరుగుచుండి, తమ దేశమును రక్షించుకొనుటకు గాను తమ యావచ్ఛక్తులు కలియదీసికొన గలమని భారతీయులు నమ్ముచున్నారా? ఈప్రశ్నను చైనావారడుగుచున్నారు. ఇంగ్లండును పరిపాలించు వారెవ్వరైననుసరే ఈ ప్రశ్ననే వేయదగునుకదా? జపాను పెరిగించుటకుగాను తమ యావచ్ఛక్తులను కలియదీసికొను సామర్థ్యము భారతీయులకున్నచో వారు స్వాతంత్ర్యమున కర్హులు. ఇట్టి సామర్థ్యము భారతీయులకు లేనిచో తమదేశమును రక్షించుమని వారు బ్రిటిషువారికి పదనిచేయుట ఉత్తమము." అని పత్రిక వ్రాయుచున్నది. "విజయము కలుగునందర్భమునభారతదేశము విషయమై తమ ఉద్దేశ్యములేమో మిత్రమండలివారు సమష్టిగా నిర్ణయింపవలెను. ఈ సమస్యను పై నాధారపడు విధానమొక్కటే సమస్యా పరిష్కారమునకు ప్రయోజనకరమైన మార్గము." అని ఈ పత్రిక వ్రాయుచున్నది.

WANTED

"WANTED A FULLY QUALified and experienced graduate Steno-typist. Salary according to qualifications and experience. Apply immediately with copies of certificates and particulars of caste, age and qualifications and salary desired, to The General Manager, Sugar Factory, Vuyyuru. (Kistna Dt.)"

కావలెను

డ్రాయింగు అండ్ డ్రిల్లు కంబైండు టీచరు కావాలి. బి. ఎం. సి. ఏ. లేయిన్డు అయితే మంచిది. కావలసిన కనీస జీతం తెలియపరుస్తూ దరఖాస్తులు పంపుకో వచ్చును. హెడ్‌మాస్టర్ అండ్ కరెస్పాండెంటు, ఎస్. ఆర్. ఆర్. నిడిల్ స్కూల్, వానపాముల వెంట్రప్రగడ పోస్టు, కృష్ణాజిల్లా.

అడ్రెస్ మార్పు

మద్రాసు, త్యాగరాయనగరు, నెం. 1 తిరుమలైపిళ్ల రోడ్‌నందున్న సౌత్ యిండియా కో-ఆపరేటివు యిన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్ ఆఫీసు, 1942 సెప్టెంబరు 30 వ తేదీ లగాయతు మామూలు స్థలముకు అనగా, మద్రాసు జి. టి. చార్టర్డు బ్యాంక్ బిల్డింగ్సుకు మార్చబడును. ఇంతటినుండి ఉత్తర ప్రత్యుత్తరాలు మద్రాసు పో. బా. 182, నెంబరుకు వ్రాయగోరెదము.

వి. వెంకటాచలం,
ఎం. ఏ., బి. ఎల్.
కార్యదర్శి.

ప్రకటన

"తెలుగు యింగ్లీషు చదువుకొని యుండి ఆయిలు యింజనులు గ్యాసు యింజనులు విషయమై సంపూర్ణజ్ఞానము అనుభవముకలిగి వాటిని సమర్థతతో మరమ్మతు చేసి సక్రమముగా నడుపగల డ్రైవరు కావలెను. వివరములతో మాకు వెంటనే దరఖాస్తులు పంపవలెను.

శ్రీ సూర్యనారాయణ స్పిన్నింగు అండ్ వీవింగు మిల్సు, పందలపాక, తూర్పుగోదావరిజిల్లా."

ఏలూరు మునిసిపల్ ఆఫీసు, ఏలూరు.

ఫారం నెం. 13. స్కీము నెం. 2.

1933 టౌన్ ప్లానింగ్ రూల్సు 43-వ రూలు

క్రింద రామచంద్రరావుపేటకు డ్రాఫ్టు స్కీము నోటీసు పబ్లికేషను.

దిగువ వివరించిన స్కీములోని ఏరియాకు మునిసిపల్ కౌన్సిలువారిచే తయారు చేయబడ్డ డ్రాఫ్టు స్కీము 20-9-42 తేదీ మునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డుమీద ప్రకటింపబడినదని యిందుమూలముగా తెలుపబడియినది.

2. పూర్తిస్కీము అనుబంధములతోను, పటములతోను మునిసిపల్ ఆఫీసులో పని వేళలందు ఉచితముగా చూచుకోవచ్చును. స్కీముయొక్కయు, పటములయొక్కయు ప్రతులు దిగువ తెలిపిన ఖరీదులకు మునిసిపల్ ఆఫీసులోగూడ దొరకును.

స్కీము రు. 3/-
పటము నెం. 2 రు. 2/-

3. డ్రాఫ్టు స్కీమువల్ల యెవరికైనా యిబ్బంది కలిగిన యెడల వారు 1942 డిశంబరు 7-వ తేదీ లోపుగా సదరు స్కీమును గురించిన ఆక్షేపణలు గాని, సలహాలు గాని, వ్రాతమూలముగా కమీషనరుగారికి పంపుకోవలెను.

నెం. 2 స్కీము మెయ్యాలు (రామచంద్రరావుపేట).

ఉత్తరము:—తిమ్మిలేరు నది అండ్ మునిసిపల్ సరిహద్దు.

తూర్పు:—ఏలూరు తాలూకా బోర్డు ఆఫీసు ముంగురోడ్డు (పవరుపేట నెం. 4 రోడ్డు నుంచి ప్రారంభమై తిమ్మిలేరు వరకు సరిగా ఉత్తరము వరకు పోవునది).

దక్షిణము:—మద్రాసు అండ్ సదరన్ మహారాట రైల్వేలైను అండ్ శనివార పేట రోడ్డు.

పడమర:—గవర్నమెంటు హౌస్ క్వార్టర్సు ఆఫీసుకు నివాసపు యిండ్లను అక్వయిరు చేసిన స్థలము అండ్ మునిసిపల్ సరిహద్దు.

మునిసిపల్ ఆఫీసు, ఏలూరు, 20-9-42. | టి. ఏ. నరసారెడ్డి, కమీషనరు.

గంటలపంచాంగం

చిత్రభానుసం॥ భాద్రపద బ॥ పంచమి 1942సం॥ సెప్టెంబరు 29 మంగళవారం

మం॥ సం॥ 9.6 సూ॥ సా॥ 4.27 వర్జ్యం లేదు.

బు॥ షష్ఠి సెప్టెంబరు 30 బుధవారం

బు॥ రా॥ 10.49 కో॥ సా॥ 6.40 వర్జ్యం సా॥ 9.55 దు॥ 11.40 వ.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ సెప్టెంబరు 28 తేది సోమవారము

జిన్నాగారికి లీగు సభ్యుల విజ్ఞప్తి

బొంబాయియందలి ముస్లింలీగు సభ్యులలో చాలమందియు, ఇతర మహమ్మదీయప్రముఖులును జిన్నాగారికి గావించిన విజ్ఞప్తి వేరొకచో ప్రకటింపబడెను. కాంగ్రెసునాయకులందరును కారాగారములయందుండుటచేతను, వెంటనే కేంద్రమున జాతీయప్రభుత్వము నేర్పరచిననే గాని పరిస్థితులు ప్రమాదకరము లగుచుండుటచేతను, ముస్లింలీగు అధ్యక్షుడగు జిన్నాగారి సమయమున ముందుకువచ్చి, రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించుటకు పూనుకొనవలెనని వారా విజ్ఞప్తియందు కోరిరి. దీనిని జిన్నాగారెంతవరకనుసరింతురో చెప్పుట కష్టము. కొన్నివత్సరములుగా ఆతనిచర్యలు, ఇతరభారతీయులకే గాక, మహమ్మదీయులలోనే చాలమందికి విచారము గొల్పుచున్నవి. మహమ్మదీయులయందు లేనిపోని మతతత్వమును ప్రకోపింపచేసి, దానిని, భారత స్వాతంత్ర్యమునకు ప్రతిరోధములు కల్పించుటకు కొంతకాలముగనత జేమాత్రమును సంకోచించుచుండుట లేదు. గతపదివత్సరములయందును ఆత డటుల వ్యవహరింపక, స్వాతంత్ర్యోద్యమమునందితరులతోబాటు మహమ్మదీయులనుగూడ చేరనిచ్చినయెడల, హిందువులును మహమ్మదీయులును గూడ ఈసరికి స్వాతంత్ర్యమునుభవించుచుండెడివారు. అందును ముఖ్యముగ గత మూడువత్సరములయందును, భారత స్వాతంత్ర్యసాధనకు కాంగ్రెసు గావించుచున్న ప్రయత్నములన్నియు జిన్నాగారివల్లనే పడగొట్టబడినవనుటయం దేమాత్రమును అతిశయోక్తి లేదు.

ఈవైఖరివలన మహమ్మదీయులకేమాత్రమైనను లాభముగల్గినదో అనుకొనవచ్చును. బ్రిటిషు ప్రభుత్వమువారు, జిన్నాగారియొక్కయు, ముస్లింలీగుయొక్కయు ప్రాతికూల్యమును— భారతీయు లందరకును స్వాతంత్ర్యమునునిరాకరించుటకును తమఅధికారమునుబలపరచుకొనుటకును మాత్రమే ఉపయోగించుకొనుచున్నారు. జిన్నాగారి కీలియము తెలియదని అనుకొనుటకు వీలులేదు. ఇదివర కెటులున్నను, ఇటీవల చర్చిలు ప్రసంగానంతరము ముస్లింలీగు సభ్యులు కొంత శీఘ్రయమున తమ వైఖరి సరిదైనదిగాదని తెలుసుకొనగల్గుచున్నారు. జిన్నాగారుగూడ, ముస్లింలీగువారు చర్చిలుప్రధాని అంగీకరింపనందుకుఆక్షేపించుచు, "కాంగ్రెసుకోర్కెలనుముస్లింలీగు ప్రతిఘటించుచున్నదని వెల్లడించుటకు మాత్రమే చర్చిలు ముస్లింలీగును ఉపయోగించుకొనె" నని యు అంతకంటె "ముస్లింలీగుయొక్క సహకారమును సంపాదించుటకు మెట్టి అనష్టిని వెల్లడింపలేద"నియు, అసంతృప్తిని గన్పరచిరి. బ్రిటిషు ప్రభుత్వము ముస్లింలీగు యెడల మరియొక విధముగ వ్యవహరించునని జిన్నాగారు యెటుల తలంచిరో దురూహ్యముగ నున్నది. ఇట్టివైఖరి యందు క్రొత్త ఏమియు లేదు. ఈ దేశమున బ్రిటిషు పరిపాలనా చారిత్రమున జిన్నాగారినంటి వారి నీ విధముగ నుపయోగించుకొనిన నిదర్శనము లనేకము గలవు. భారతీయులలో కొంద రట్టినిదర్శనములనుండి ఇంకను గుణపాఠములు నేర్చుకొనక పోవుట శోచనీయము. ఈవిజ్ఞప్తివలన జిన్నాగారి చిత్తవృత్తి మారినను మారకపోయినను గూడ ముస్లింలీగు సభ్యులలో చాలమంది ఇపుడు దాము అనుసరించుచున్న ప్రతికూల విధానము తమకును దేశమునకును గూడ యెంత అనర్థదాయకమో క్రమముగ గుర్తించుచుండి రని వెల్లడి యగుచున్నది.

హిందూ మహాసభాధ్యక్షుడగు సావర్కారు గారును డివినటుల "కాంగ్రెసును ముస్లింలీగును ఇతర భారతీయులందరును గూడ ఏకమై ఐక్యకంఠముతో స్వపరిపాలనాధికారమును గోరిననుగూడ" బ్రిటను భారతదేశమునకు స్వాతంత్ర్య మొసగునను నమ్మక మెవ్వరికిని లేదు. కొందరికిదివర కట్టి నమ్మక మున్నను, చర్చిలు ప్రసంగానంతర మదిపూర్తిగ తొలగిపోయినది. అందుకు, సింధు ప్రధాని అల్లాబక్షుగారు తమ బిరుదమును విసర్జించుచు రాజప్రతినిధికి వ్రాసినజాబే నిదర్శనము. కాని ఇట్టి ఏకీభావములవలన,— భారతీయులలో ఐక్యతలేదనుఆరోపణను మాత్రము తొలగించుకొనవచ్చును. బ్రిటను, అమెరికా మొదలగు దేశములయందు, ఈ విభేదములపేరిట తన సామ్రాజ్యతృష్ణను మరుగుపరుచుకొనుటకు వీలు లేకుండ చేయవచ్చును. అపుడు ప్రపంచమున ప్రజాభిప్రాయమునకు వెరచి యైనను, బ్రిటిషు ప్రభుత్వమీ దేశము నెడల తనవిధానమును మార్చుకొనవలసినచ్చును.

గుంపులపై మరఫిరంగులు

గుంపుల చెదరగొట్టుటకుగాను విమానములను గూడ ప్రభుత్వము వారుపయోగించి యుండి రని భారత ప్రభుత్వ దేశీయాంగ సభ్యుడిటీవల శాసనసభలో వెల్లడించినపుడు ప్రజాప్రతినిధులాశ్చర్యతిని తీవ్రముగ నిరసించి యుండిరి. ఆ విమానము లే విధముగ నుపయోగింపబడినది యు ప్రభుత్వ సభ్యుడ పుడు వెల్లడించి యుండలేదు. గుంపులపై "కన్నీటి వాయువు" బాంబులను వేయుటకు గాని, ప్రాణాపాయకరములు గాని ఇతర పద్ధతులకు గాని ఈ విమానముల నుపయోగించి యున్నచో, ఆ విషయమై అంతగ అనుకొనియుండక్కరలేదు. కాని, ఈ విమానములు అనలంబించిన పద్ధతులగురించి, పండిత కుంజ్రూగారి ప్రశ్నలకు, సర్ ఆలన్ హార్టిలీగారు యున్న స్టేటుకాన్సిలులో వివరముల దెలుపుచు విమానములు, క్రింద నున్న గుంపులపై మరఫిరంగుల నుపయోగించునని వెల్లడించెను. ఈ చర్య, ప్రజాబాహుళ్యముచే తనే గారక, ప్రభుత్వపు ఆశ్రితులచే గూడ తీవ్రముగ ఖండింపబడు నని నమ్ముచున్నాము. భూమిపైనుండి పోలీసులు తుపాకులు బారుచేసినపుడే అమాయకు లగువారుగూడ హతులగుచుండుట సర్వసామాన్యము. ఇక, ఆకాశమున ఎగ్లునవిహరించుచు, మరఫిరంగుల నుపయోగించునపుడు, ఫిరంగిగుండ్లు, అప్రాంతమున నెవరికైన తగులవచ్చును. సంగ్రామములందు శత్రు సేనలపై మాత్రమే ఇంతవరకే పద్ధతి అనుసరింపబడుచున్నది. కాని శాంతి సమయములలో ప్రజలగుంపులను చెదరగొట్టుటకు ఈ విధముగ విమానములను మరఫిరంగులను ఉపయోగించుట బాగరకదేశ ములందు చిదటను గనుపించుచు.

స్టాలిన్‌గ్రాడు రక్షణకై రష్యనుల తీవ్రపోరాటం

జర్మను సేనలు రష్యను సేనలను భేదించెను

పందలకొలది విమానములు నగరమును ధ్వంసంచేయుచున్నవి

జర్మనులు హల్గంతీరమును చేరుకొనిరని లండనుపత్రిక వార్త

మాస్కో, సెప్టెంబరు 27:—

స్టాలిన్గ్రాడు రంగం

స్టాలిన్గ్రాడు లోపల రష్యను సైన్యము ధీనతరతితో పోరుచుండెనో ఉత్తరమునుండి కొంత రష్యను సైన్యము స్టాలిన్గ్రాడును చేరుచుచున్నదని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు. నగరమునకు ఉత్తరమున శత్రుదాడులు మళ్లింపబడినట్లు రష్యను ప్రకటనలు కలవు. 2500 మంది జర్మనులు మరణించిరి.

నగరములో

నగరము నుండి శత్రువు పారిపోవాల్గా నది తీరమును చేరుకున్నట్లు డెయిలీ టెలిగ్రాఫ పత్రికకు సమాచారము తెలిసినది. వాల్గానదిపై ఒడ్డున గల రక్షణ పంక్తియొక్క పార్శ్వ భాగమును శత్రువు అటుకాయించుచున్నాడట. డెయిలీ టెలిగ్రాఫ్ యింకను యిట్లు వ్రాసినది:—

"స్టాలిన్గ్రాడును జర్మనులు జయించినచో చలికాలములో స్థిరపడుట కది అనుజ్ఞ నష్టములుగా నుండును. ప్రధాన రష్యను సైనికబలమును జయించినట్లునను. స్టాలిన్గ్రాడు చేరుకొనను, శత్రువు ఉత్తరముగా మాస్కో మొదలగు నగరములపై యిప్పుడు విజృంభించవలెడు. ముందు ఆవిధముగా అనుకొనెను. కాని అచ్చట యిప్పుడు మంచు విపరీతముగా కురియుచున్నది. చలికాలము ప్రారంభమైనది. ఒకవేళ స్టాలిన్గ్రాడు వద్ద రష్యనులే విజయమందినచో, జర్మనీ ప్రతిష్ఠ అడుగంటును. జర్మనీ పతనము, మిత్రమండలి జయోదయమును ప్రారంభమగును.

స్టాలిన్‌గ్రాడు నగరసమీపమున యుద్ధము ఆగస్టు 22 వ తేది ప్రారంభమైనప్పటికిని, నగరమును లక్ష్యముగా నుంచుకొని శత్రువు యుద్ధము మొదలుపెట్టి 2½ నెలలు కావచ్చుచున్నది."

నగరములో ఒకచోట, 600 మంది జర్మనులు హతులైరి.

ఒకచోట ప్రతి ఇంటికొరకు పోరాటము సాగుచున్నది. గృహములలోనున్న రష్యనులు గృహములు విడిచిపెడుచున్నను చలించుటలేదు.

ఒకచోట జర్మను కాల్బలములు కలిసిన 8 టాంకులు నిరుపయోగమైనవి.

ఒకచోట శత్రువు లధిక సంఖ్యాకులనుటవల్ల రష్యనులు వెనుకకు తగ్గక తప్పినది కాదు.

చాలా భవనములు రష్యనుల వశమైనవి

కాని నగరంలో చాల భవనములను రష్యనులు వశపరచుకొనిరి.

ఘోరమగు విమానదాడులు

ఈజిప్టు నీనీలీ బాల్కను దేశములనుండియు, ప్రాన్సునుండియు వందలకొలది జర్మను విమాన తండములువచ్చి స్టాలిన్గ్రాడును ధ్వంసము చేయుచున్నవి.

స్టాలిన్గ్రాడును పట్టుకొన్నతర్వాత దక్షిణము గా కాకసస్‌లోనికి వచ్చుటగాని, ఉత్తరముగా పోవుటగాని జర్మనుల సంకల్పము. కనుక నగరమును ఎట్లయిన పట్టుకొనవలెనని వారి సైనికాధికారులు సైనికుల కుత్తరు విచ్చిరి.

శత్రుబలం

సుమారు 10 లక్షల శత్రుసైన్యము స్టాలిన్గ్రాడుకు బళనోత్సాహముతో నున్నదనియు, ఈ సైన్యంలో రుమేనియను ఇటాలియను డివిజనులు గలవనియు రష్యా ప్రచురణ శాఖాధికారియగు అలెగ్జాండ్రాఫ్ గారు చెప్పిరి.

వర్డన్‌యుద్ధంతో పోలిక

జనకటి సంగ్రామంలో వర్డన్ యుద్ధము కన్న స్టాలిన్‌గ్రాడుయుద్ధము భయంకరమైనది. వర్డన్‌యుద్ధంలో 5 లక్షల శత్రుసేన మాత్రమే పాల్గొనెను. స్టాలిన్‌గ్రాడుయుద్ధంలో శత్రుసేన పది లక్షలు.

కాకసస్ రంగం

కాకసస్ తూర్పుభాగంలో అజ్జాక్ ప్రదేశంలో దాడిచేయబడిన రెండు శత్రుసేనలు నాశనమయ్యెను.

నవరాసిస్కుకు దక్షిణమున శత్రువు మరలింపబడెను.

శత్రునష్టం

స్టాలిన్గ్రాడువద్ద 30 రోజుల యుద్ధంలో 2 లక్షలమందిని 1500 టాంకులను జర్మనులు పోగొట్టుకొనినట్లు రష్యనులు లెక్కవేసిరి.

మెక్సికోలో రహస్య జర్మను విమానాశ్రయములు

మెక్సికో ప్రభుత్వం వశపరచుకొనుట

మెక్సికోనగరం, సెప్టెంబరు 27:—

ఉత్తర అమెరికాఖండంలోని మెక్సికో రాజ్యంలో కొన్ని వ్యవసాయ క్షేత్రముల తాలూకు జర్మనులు తమ తోటలలోను, పొలములలోను రహస్యంగా విమానాశ్రయములను నిర్మించుకొనియుండిరి. ఆ విమానాశ్రయముల నుండి బయలుదేరిన విమానాలు 6 గంటలలో పనామా కాల్వ వద్దకు వెళగలవు. పనామాను పరగణాలోని తోటలలో యీ విమానాశ్రయములు కలవు. మెక్సికో ప్రభుత్వము ఇటువంటి జర్మను వ్యవసాయ క్షేత్రములను 40 వశపరచుకొనిరి. ఆ విమానాశ్రయములు శత్రువులకు చిక్కకుండాచేసిరి; అని మెక్సికో రేడియో ద్వారా వచ్చిన వార్త వల్ల తెలిసినది. అటువంటి విమానాశ్రయములను ఆరింటిని మెక్సికో ప్రభుత్వము నాశనము చేసెను.

నల్లసముద్రంలో రష్యను నౌకాదళం

డార్డినల్స్ జలసంధిగుండా వెళ్లుట కధికారం

మాంట్రూ ఒడంబడికపరతువివరణ

బిషీ, సెప్టెంబరు 26:—

"నల్లసముద్ర ప్రాంతమునందలి రష్యను రేవులన్నియు జర్మనులచే ఆక్రమింపబడిన యెడల నల్లసముద్రమునందలి రష్యను నౌకాదళము, బోస్పొరస్ రేవునకుగాని, డార్డినెల్స్ రేవునకుగాని వెళ్లుటకుగాను, డార్డినల్స్ జలసంధినుండా వెలుపలకు వచ్చుటకు—మాంట్రూయందు జరిగిన ఒడంబడికక్రింద అధికారము గలదు." అని మాంట్రూ ఒడంబడికపై టర్కీ తరపున సంతకమొనర్చిన ప్రతినిధియగు మజ్దా మెడిక్ సాహిగారు, "అస్టం" అను వార్తాపత్రిక (ఇస్తాన్‌బుల్-టర్కీలో ప్రకటింపబడును) యందు వ్రాసిరి.

హెచ్చరికకు జవాబుచెప్పనిచో

తుపాకిపేల్చి చంపుటకు సైనికులకు అధికారం

మదరాసు, సెప్టెంబరు 28:—

ఆర్డినెన్సు ఆర్డినెన్సు ప్రకారం మిలిటరీ కాపలాయున్న స్థలములందు రాత్రి బసల్లో నిపాయిలు కాపలాయుందురనియు, వారు "ఎవరు వారని" అడుగగానే జవాబు చెప్పకున్నచో తుపాకితో కాల్చి చంపివేయుటకు అధికారం గలదని, మదరాసు ప్రభుత్వివారు ప్రకటించిరి.

టోబ్రూకుపై బ్రిటిషు విమానదాడి

బార్డియా టోబ్రూకు రోడ్డుపై బాంబులు

మాల్టాపై విమానదాడి

కైరో, సెప్టెంబరు 26:—

సెప్టెంబరు 26 తేదీ రాత్రి బ్రిటిష్ విమానాలు టోబ్రూకుమీదను, సోలంమీదను, మాటెరుమీదను, బాగన్‌మీదను దాడిజరపి బాంబులను వేసెను.

ఈ నెల 25 తేదిని, కుర్సా అను ఎడారి మార్గాణము మీదకు శత్రువిమానాలు దాడి జరపలేవచ్చెను. వానిలో రెండు విమానాలు పడగొట్టబడెను.

ఈజిప్టు యుద్ధరంగంలో రెండు శత్రు విమానాలు నిన్న పడగొట్టబడెను. మన విమానాలు బార్డియానుంచి టోబ్రూకు వరకు పోయి రోడ్డుమీద బాంబులు వేసెను.

సిసిలీదీవిమీద మనవిమానాలు దాడి జరపి ఒక జర్మను బాంబువిమానమును పడగొట్టెను.

సూయజు కాల్వవద్ద ఒకజర్మను పోరాట విమానం నిన్న పడగొట్టబడెను. ఈ విమాన దాడులలో బ్రిటిషు విమానాలు రెండు తిరిగి రాలేదు.

రాబాలు రేవుపై మిత్రవిమాన దాడి

2 శత్రునావలపై బాంబులు

కిటూవా దీవినద్ద మరొకనావ తగులబడుట

నైరృతి పసిఫిక్కు, సెప్టెంబరు 27:—

కిటూవా ద్వీపవద్దనున్న ఒక శత్రునావపై మిత్రమండలి విమానాలచే బాంబులు వేయబడెను. ఆనావ తగులబడి ధ్వంసమైనది.

రాబాలు, సెప్టెంబరు 27:—

న్యూబిటను దీవిలోని రాబాలురేవుపై మిత్రమండలి విమానాలు దాడిచేసి ఒక శత్రునావపై వేయిపౌనుల తూకంగల బాంబును వేసెను. మరొక శత్రునావపై బాంబులు వేయబడెను. శత్రువుల సర్చిలైట్లు గల స్థానాలపై బాంబులు వేయబడెను. మన విమానాలు భద్రంగా మరలివచ్చెను.

డార్విన్‌పై శత్రు విమానదాడి

ఆస్ట్రేలియాలోని డార్విన్‌రేవుపై శత్రువుల విమానాలు రాత్రి దాడిచేసి బాంబులు వేసెను. నష్టం కలుగలేదు.

శత్రునావపై బాంబు దెబ్బ

నైరృతిపసిఫిక్కు, సెప్టెంబరు 28:—

రాబాలువద్ద 15 వేల టన్నుల జపాను వర్తక నావపై మిత్రమండలి విమానాలు సూటిగా బాంబులు వేసెను.

లండను, సెప్టెంబరు 28:—

నేడు వెలువడిన మిత్రమండలి ప్రకటన:-

"రాబాలులో 15 వేల టన్నుల శత్రు నావ బాంబు దెబ్బకు ప్రేలి పాగలలో మునుగుపడిపోయెను.

న్యూగినీలో ఓవెన్‌స్టాన్లీ పర్వతముదగ్గర శత్రుసప్లయిమార్గముపై మిత్రమండలి విమానములు బాంబులు వేయుచున్నవి.

బూనాగోనాలో శత్రు విమానాశ్రయములపైన బాంబులు వేసితిమి. విమానములనుండి ఫిరంగిగుండ్లను మరఫిరంగిగుండ్లను ప్రయోగించితిమి.

ఉత్తర ఆస్ట్రేలియాలో డార్విను పై మూడు శత్రువిమానములు వేసిన బాంబులు యిరదనేలలోపడి నిరుపయోగమయ్యెను."

అట్లాంటిక్కులో జపాను నౌకాదళం

జర్మనుయుద్ధనావలతో కలిసినదని అక్షరాజ్యాల ప్రచారం

(ప్రత్యేకవిలేఖరి)

లండను, సెప్టెంబరు 26:—

బర్లిను రేడియోయున్నూ, టోకియో రేడియోయున్ను యీక్రింతీతిగా వెల్లడించెను.

అట్లాంటిక్కు మహాసముద్రంలో జర్మను యుద్ధనావలతో జపానుయుద్ధనావలుకూడా కలిసికొని చేరియున్నవి.

ఈ వార్తాప్రకటనము అక్షరాజ్యాలు చేయుచున్న పటాటోపప్రచారంగా కొందరు యుద్ధవ్యవహారజ్ఞులు తెలుపుచున్నారు. ఈవార్త నిజమే అయినట్లయితే, మెడిటేరేనియను జలసంధిగుండా అట్లాంటిక్కులోనికి ప్రవేశించుట చాలా వివేకయుక్తమైన పని యని వ్యక్తపరచుచున్నది. జపాను జలాంతర్గాములకున్న యుద్ధనావలకున్న అంతవల్ల చాలా క్రొత్త పరిస్థితి ఏర్పడింది. అని కొత్తసముద్రమార్గం గుర్తుకొనవలసివచ్చినది.

శ్రీ నాదెళ్ల సంపత్తు శెట్టిగారు
177, వైనాబజార్ రోడ్, మద్రాసు.

ఇండియాలో మెషీన్‌తో వెండి సామానులు తయారుచేయు గొప్ప సామాన్య ఫ్యాక్టరీలు అయిన మెసర్సు నాదెళ్ల సంపత్తుశెట్టి అండ్ సన్ యజమానులు. వీరు ఆంధ్ర ఛేంబరు ఆఫ్ కామర్సు తరపున మదరాసు సిటీ ఎక్సైజు లైసెన్సింగు బోర్డుకు ఎన్నుకొనబడిరి.

వేలము అమ్మకము

నంద్యాల డి॥ ము॥ కోర్టు ఫైలులో వాది బోనగిరి చిన్న యల్లాలుగను, మాఘం నరసింహులు మరి నలుగురు ప్రతివాదులుగను వుండు ఓ. యస్. 297/40 గల దావాలో శిరువెళ్ల తాలూకా రుద్రవరం గ్రామములో గల "ధనలక్ష్మి జిన్నింగు అండ్ ప్రెస్సింగు ఫ్యాక్టరీ"ని, అందులో గల సామానులను, 1942 సం॥రము నవంబరు నెల 1-వ తేదీన, సదరు ఫ్యాక్టరీ ఆవరణములో, బహిరంగముగా వేలమువేయబడును. వివరములు కావలసినవారు యీ క్రిందివారికి వ్రాసిన తెలుపబడును.

నంద్యాల, 26-9-42. } యం. సుబ్బారెడ్డి, బి. ఏ. బి. ఎల్. అడ్వకేటు. కమీషనరు.

కావలెను

అర్హత అనుభవముగల మంత్రసాని నెలకు రూ. 25+5 లలో చిత్తూరుజిల్లా పలమనేరు పంచాయతిబోర్డుకు కావలెను. యోగ్యతాపత్రములతో 1942 వ సం॥రం అక్టోబరునెల 15 వ తేదిలోగా దరఖాస్తులు చేరవలయును.

ఆర్. జయరామశెట్టి, ప్రెసిడెంటు.

నోటీసు

కడప తాలూకా ఉప్పరపల్లెలో యుండే, (1) యర్రసాని బయ్యపురెడ్డి (2) చిన్న సుబ్బిరెడ్డి (3) ఓబుళరెడ్డి, 2 & 3 మైనర్లు గార్డియన్లు అన్న బయ్యపురెడ్డి, తల్లి లక్ష్మమ్మ (4) సవతితల్లి లక్ష్మమ్మగార్లకు, కడపలో యుండే యర్రసాని పెద్దసుబ్బిరెడ్డి యిచ్చిన నోటీసు యేమంటే:

పైవారలు 1, 2, 3 నాకు సవితితల్లి కొమార్లు. 4 సవితితల్లి. వీర్లకు నాకు చాలా కాలంగా సరిపడకుండా వచ్చి కడపట రెండు మాసముల క్రిందట పెద్ద మనుష్యుల సమక్షాన పంచాయితీ జరిగి, కొంత స్థిరచరాస్తిని, నాభాగానికి పంచియిచ్చినారు. ఇంకా కొంత స్థిరాస్తియు, లోపలకు అచ్చవలసిన బాకీలు, రావలసిన బాకీలు పంచతగినవి వున్నవి. పంచుకొనుటకు పిలిచినాను. పైసలుచేయక ఉన్నారు. నేను వారలు విభక్తులము. నాభాగానకు ఆస్తికి వారికి యేమిన్ని సంబంధంలేదు. పైవారలు ఆస్పలుచేసినా, కల్పించినా నాకు పూచీ లేదు. నేను రిజిష్టరునోటీసులుకూడా పైవారికి చేయించియున్నాను.

యర్రసాని పెద్దసుబ్బిరెడ్డి.

మర్కటం యొక్క మాతృవాత్సల్యం

ఒక శిశువు మరణమునకు కారణమగుట

చిట్టగాంగ్, సెప్టెంబరు 26:—

నితిపుండా పోలీసు స్టేషనుకు అతిసమీపంలో నొక గ్రామమున ఒక కోతియొక్క మాతృవాత్సల్యం శిశువు మరణమునకు కారణభూతమయ్యెను విషాదవార్త అందినది. ఒక కోతి అక్కడ నొక యింటిలో దూరి చిన్న శిశువును దానితల్లి వంటగదిలో నుండిన సమయమున యెత్తుకొనిపోయెను. తల్లి తనబిడ్డ కానరాకపోవుటచేత గట్టిగా అరచెను. తరువాతి యీ విషయం పోలీసులకు తెలుపబడెను. పోలీసు బాబిడ్డను వెనకగా ఒక చెట్టుమీద ఆ కోతియొక్క ఒడిలో నుండెను. ఆ బిడ్డను పోలీసులు మర్కటంనెంతేనండి లిప్పించిరి. కాని అప్పటికే ఆ బిడ్డ మరణించియుండెను. ఆ కోతి ఒక చెట్టునుండి మరొక చెట్టుకు ఎగురుటలో బిడ్డ గాయపడెను. (అ. ప్రె.)

ఆరోగ్యమైన బిడ్డ



ఆరోగ్యమైన బిడ్డకు ప్రేగులు శుభ్రముగా నుండవలెను. సక్రమవిరేచనమునకు అనుదినము బాబావాటర్ వాడుడు.

Ba Ba Water

బిడ్డలకు సంజీవి

అన్నిచోట్ల అమ్మబడును.

ది బాబా వాటర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

హైదరాబాదు, దక్కన్.

FREE

"STANDARD HEALTH"

A treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest.

GREENFIELDS LIMITED SRINAGAR-KASHMIR

మేము 501 'స్పెషల్' ఉపయోగించుటకు కారణము:



టి పి లో పకు గ్రాన్సు పేరుమాత్రము లేదు.

501 స్పెషల్‌గాక సుప్రసిద్ధమైన 501 వాషింగ్‌సబ్బు కూడా గలదు. వెల కొంచెము తక్కువ. ఇంటిలోని అన్నివస్త్రములకు పోద్దున్నసబ్బు. డ్యాబులు, జాకులు, బిళ్లలు, చిన్న తువ్వలు ఇన్నిరకములలో అన్ని పెద్ద అంగళ్లలో దొరకును.

501 స్పెషల్ మాత్రము 3 సైజుల అట్ట పెట్టెలలో అమ్మబడును.

టామ్‌కో సేల్స్ డిపార్టుమెంటు: ముద్రాసు లండను నిజాంబాదు. టి టాటా ఆయిల్ మిల్సు కంపెనీ, లిమిటెడ్. తారాపురం & బొంబాయి.

F. S 1949

ఆంధ్రదేశ వార్తలు

చీరాల

సెప్టెంబరు 26:— ఈ పురిలో మంగళగిరి చేనేతకులు బియ్యం బస్తా 1-కి రు 24/-లును బుడ్డకుచుబియ్యం బస్తా 1-కి రు 20/- లును అమ్ముచున్నారు. ఈ పెన్పు ధరలకు నీవలు, మధ్యతరగతివారు చాలా ఇబ్బంది పడుచున్నారు. (స్వ. వి.)

తెనాలి

సెప్టెంబరు 26:- తెనాలి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి దేవాలయములో శ్రీ యల్ల వర్తి ఆంజనేయశాస్త్రి విశ్వబ్రాహ్మణ కళాశాల ప్రథమ వార్షికోత్సవము 22-9-42 తేదీని శ్రీ రామ వెంకటరత్నంగారి అధ్యక్షతను జరిగినది. (స్వ. వి.)

నిడుబ్రోలు

సెప్టెంబరు 26:— పొన్నూరు - నిడుబ్రోలు రైల్వే ప్రయాణికుల సంఘమువారు సమావేశమై ప్రస్తుతం పంగోలు వరకు వచ్చి తిరిగి పోవు నెం 10 పాసెంజరు ట్రైయిను న్ను మరొక పాసెంజరుబండిని పంగోలు-బెజవాడమధ్యకూడా నడుపు ఏర్పాట్లు చేసి ప్రయాణికుల యిబ్బందులు తొలగించు మని రైల్వే అధికారులను కోరుచు తీర్మానములు చేసిరి. (స్వ వి.)

ప్రొద్దుటూరు

సెప్టెంబరు 22: — ఈ యూరి మునిసిపల్ హైస్కూలులో 25 సంవత్సరములకుపైగా ప్రధానాంధ్రోపాధ్యాయులుగా నున్న శ్రీమాన్ వి. వి. రామానుజాచార్యులవారు 20 వ తేది పదవిపదించి నందున, హైస్కూలు విద్యార్థులును, ఉపాధ్యాయులును వారి ఆత్మకు పరమేశ్వరుడు శాంతి యొసగవలయునని తీర్థానము జేసి ఆ తీర్థానమును పండితులవారి కుటుంబమునకు బంపిరి. (స్వ. వి.)

వెనుకొండ

సెప్టెంబరు 25:— వెనుకొండ డివిజన్, హిందూపురమున కిరసనాయిలు టోకువర్తకుడు యెక్కువ లాభము గడించవలెనను దురాశవల్ల కిరసనాయలు అమ్ముకుండ దాచి యుంచినాడని, తేబడిక కేసును విచారణ సలిపి, నిన్నటిదినం సబ్ డివిజనల్ మేజిస్ట్రీలు శ్రీ డి. ఆర్. సుందరం బి. ఏ. గారు తీర్పుచెప్పుచూ, పెట్రోలియం ఆక్టు ననుసరించి, 26 (1) ఎ-క్రింద నేరస్థుడని నిర్ణయించి 200 రూపాయలు జరిమానా విధించిరి. జరిమానా కెట్టించనియెడల 2 నెలలు విడిశిక్షలు విధించిరి. (స్వ. వి.)

బెజవాడ

సెప్టెంబరు 19:—

విజయవాడ సెంట్రలు కో ఆపరేటివు బ్యాంకు డైరక్టర్ల ఎన్నికలు జరిగి ప్రెసిడెంటు ఎన్నిక జరుగనందుగా ఎక్కిపార్టీవారు బెజవాడ మునసబుకోర్టులో దావా వేశి అధ్యక్షు ఉపాధ్యక్షు ఎన్నికలు జరుగకుండా తెచ్చిన ఇంజక్షనుఆర్డరు కోర్టువారు తీసివేశి నందుకు బ్యాంకు అధ్యక్షులను సి. రాజగోపాలాచారి అడ్వకేటుగారి అధ్యక్షతను డైరక్టర్ల సభ జరిగి అందు శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు అధ్యక్షులు గను పెద్దల వెంకటసుబ్బయ్యగారు ఉపాధ్యక్షులుగను ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

కార్వేటినగరం

సెప్టెంబరు 21:—

ఈపురమున గల శ్రీ రాజకుమార నాటకశాలలో, శ్రీయుతులు వేమూరి గగ్గయ్యగారు, సి. యస్. ఆర్. ఆంజనేయులుగారు, పులిపాటి వంకటేశ్వరులు మొదలగు సుప్రసిద్ధ నటకులును, శ్రీమతి బుచ్చేంద్రమణిగారు, రాజరత్నం, సుందరమ్మ మొదలగు నటీమణులును, "కృష్ణలీల, సావిత్రి చింతామణి" నాటకములను ఈ వారమున ప్రదర్శించిరి.

పై గంధర్వమున శ్రీ వేమూరి గగ్గయ్యగారికి "దర్బారు కత్తి" మాస్టరు చిరంజీవి హరిబాబునకు "బంగారు పతకమును" శ్రీమతి బుచ్చేంద్రమణిగారికి "మధురగాన సరస్వతి"యను బిరుదమును సువర్ణపతకమును శ్రీ కార్వేటి నగరరాజాగారు బహూకరించిరి. (ఒ. వి.)

మగనుదీపము

శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు:—

కిరోసిన్ లేక బాధపడుజనులకై శ్రీ మహామ్మదులవారి ఆజ్ఞకులోబడి, మగన్ దీపము కని పెట్టబడినది. దానిలో పేరుశనగనూనె, నువ్వుల నూనె, కొబ్బరి నూనె, ఆవనూనె, వాడవచ్చును. దాని మాడిరీలు పద్దాము వాడిలోను, గుంటూరు కృష్ణాశ్రమములోను దొరుకును. అఖిల భారతి గ్రామోద్యోగ సంఘమువారిచేత ప్రచారపత్రములు పొంది యీ మగన్ దీపపు లాంటర్లు తయారుచేసికోవచ్చును.

బియ్యం యెగుమతి

—(*)—

ధరల నిర్ణయము

ప్రిన్సిపాలుగారి అభిప్రాయములు

(మా ప్రత్యేక విలేఖరి)

బెజవాడ, సెప్టెంబరు 24:— మద్రాసు ప్రభుత్వపు ప్రజాసంకక్షు సరఫరాల కమిషనరైన జి. పట్టాభి. శ్రీప్రకాశ్ గారు నిన్న ఉదయం మదరాసునుండి బెజవాడ విచ్చేసిరి. నేను వారిని సందర్శించి బియ్యము యెగుమతులనుగూర్చి ఆంధ్రపత్రికలో వ్రాసిన సంపాదకీయముపై వారి అభిప్రాయమునుగూర్చి ప్రశ్నించగా ఈ విధముగా చెప్పిరి.

మద్రాసురాజధానికి సరిపోగా మిగిలిన బియ్యమే యితరరాష్ట్రములకుగాని సిలోనుకుగాని పంపబడును. మన దేశములో ముఖ్యముగా కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతములందు చాల యెక్కువగా బియ్యమును పన్నులు నిలువచేసియున్నారు. ఆ ప్రాంతములకు ఆ పరిసర ప్రాంతములకు కావలసిన ధాన్యముకంటె చాల యెక్కువగావున్నవి. ఈమధ్య సిలోనుకు బొంబాయి ట్రావన్‌కూరు రాష్ట్రములకు బియ్యము ఎగుమతులకు ప్రభుత్వమువారు లేర్పాటు చేయుచున్నారని తెలిసి బియ్యపు వర్తకులు చాల ధరలను పెంచుచున్నారు. కష్టధరలకు బియ్యము ధరలకు చాల వ్యత్యాసముగా ధరలు పెంచడము కలిగినది. అందుకనే మద్రాసు ప్రభుత్వము రైల్వే శాఖ వారి సహాయముతో రాష్ట్రంలో కొన్ని ప్రాంతములకే తప్ప తదితర ప్రాంతములకు రయిల్వే సరఫరాలను నిషేధించిరి. దీనికలవ లేప్పకుండా ధాన్యము ధరలు మామూలు ధరలకు దిగునని ఆశించుచున్నాను.

ధరల నిర్ణయము

ప్ర-మీరు దేనికు ధరలునిర్ణయించకూడదని నిర్ణయించి ఆప్రకారమే సరఫరా ప్రభుత్వాధికారులే చేసినయెడల బాగుంటుందేమో?

జ—ధరలు నిర్ణయించిన యెడల చాటుగాను దొంగతనంగాను యెక్కువ ధరలకు అమ్ముకొనుటకు వీలుకలుగజేసినవారౌతారు. అధిగక యీయెక్కువధర రయితులకు పోవడము లేదు. ధరలు నిర్ణయించకుండానే రయిలుద్వారా సరఫరాలను నిషేధించడము జరిగినది. ప్రతిష్ఠాపరులు వారి దగ్గరను వేలకు వేలు బస్తాలు నిలువచేసుకొని ఉన్నారు. ఈపద్ధతి ప్రకారము తప్పక ధ్యానము;ర తగ్గుతుందని ఆశించుచున్నాను. ఈనెలాఖరులోగా 5,000 టన్నుల బియ్యము సిలోనుకు పంపుట లేర్పాట్లు చేయుచున్నారు. బొంబాయి ప్రభుత్వమునకు 6000 టన్నుల బియ్యము యెగుమతి చేయబడును. కొచ్చిను ట్రావనూరు ప్రభుత్వములకు ఈ నెల బియ్యం యెగుమతి చేయబడవు. బియ్యము ధర లెక్కువగా పెరగకుండా వుండేటందుకు తగిన లేర్పాట్లన్నీ యీ చేయబడును.

ప్ర: ఈ ప్రాంతమునందు కిరసనాయిలు కొరకు పాలకజనము చాల యిబ్బందుల పాలౌచున్నారు. ఏ కొద్దిగానైనా పేదలకు భాగ్యపంతులకు సమానముగా దొరికేటట్లు చేయవలసిన యవసరము కలిగింది. అందుకేమైనా తగినబందోబస్తులు చేయవలెను.

జ: కలెక్టరులకు కిరసనాయలు వర్తకులకు పైసెన్సులనిచ్చి పైసెన్సు పొందినవారి చేతనే సరసమైనధరలకు అమ్ముటట్లు ఏర్పాటుచేయుట కుత్తరువులు నిచ్చియున్నాము. కిరసనాయిలువంటు కొద్దిగా పేరుశనగనూనెను కలిపి వాడిన, కిరసనాయిలు కలిసి వస్తుంది. అట్లు నేనుచేయుచున్నాను. తృప్తికరంగానే పనిచేయుచున్న దీపద్ధతి. అట్లు చేయుమని అందరికి సలహాయిస్తున్నాను.

వస్త్రపంటకగూర్చి చెప్పుమా తూర్పు గోదావరిజిల్లాలో నవంబరు నెలలోను డిసెంబరు నెలా ఖరుకు కృష్ణాజిల్లాలోను కొత్తధాన్యము వచ్చును గాన ఈ ప్రాంతములకు బియ్యమిచ్చిందేమాత్రమంటారు అపరాలు, మిరపకాయల ధరలు యెక్కువగా పెరుగుటకు తగిన కారణములు కలవు. యెందుకనగా ఉత్తర యిండియానుండి అపరాలు చాలా దిగుమతులు మన రాజధానికి వేసుకొనేవారము. ఇప్పుడు రైల్వే సరఫరాలు పడిపోవడముల్ల యిప్పుడివి పైజాబు రాష్ట్రమునుండి వచ్చే యేర్పాట్లు చేయబడును. పెల్లకాగితముల ధరలుకూడా తగ్గేందుకు లేర్పాట్లు చేయబడునని చెప్పిరి.

ఆహారపదార్థములు మన రాజధానికి స్వయంపోషకముగానే వున్నవి.

ఆంధ్రరాష్ట్ర టీచరు మానేజరుల సంఘము

గుంటూరు, సెప్టెంబరు 24:—

గ్రామీణ పాఠశాలల పుష్టిని గూర్చి ప్రభుత్వమునకు నివేదించుకొనుటకై ఆంధ్రరాష్ట్ర టీచరు మానేజర్ల సంఘ మను పేరుతో ఒకసంఘము స్థాపించుటకు అక్టోబరు 4వ తేది ఉదయం గుంటూరు హిందూకాలేజి హాలులో జిల్లా టీచర్సు సెట్టు అధ్యక్షులు శ్రీ గాలి నారాయణరావుగారి అధ్యక్షతను ఒక సభ జరుగును. (ఒ. వి.)

విజ్ఞాన స్వాతంత్ర్యము

(1 వ పేజి తరువాయి)

మస్లింలీగు కోరికలోని లోపము

మత, సాంఘికసంబంధములైన విభేదములకు తోలగించి అన్ని వెనలవారికిన్ని సమానభావము కలిగేటట్లు చేయుటకు గల యితర స్కీములకు సంబంధించిన అవకాశములు వన్నిటిని పరిశీలించి బాగుగా ఆలోచించవలెను. వాటిలో చేనిపల్లను కూడా పామరవర్గము కలుసుకొనియోటల చివరకు కాలక్రమాగతమైన వివిధసంఘముల ప్రత్యేకత్వమునకు అంగీకరించవలెను. దీనికి అంగీకరించినయెడల మాతృదేశములో చీలికలు తప్పకుండా కలుగుతాయి. కనుక మొదటనే దీనికి అంగీకరించకూడదు.

బహురాష్ట్రములో ఒక మతమువారి జనసంఖ్య మిక్కిలి హెచ్చుగా వున్నంత మాత్రమున ఆరాష్ట్రమును ప్రత్యేక రాష్ట్రముగాను ఆమతమువారి స్వంతరాష్ట్రముగాను అంగీకరించవలెనని ఆ మతమువారు కోరకూడదు.

వారి లీగు కోరికయెడల ఇండియా తమ స్వంతదేశము అని హిందువులు కోరుటకు ఆ మతమువా రవకాశము నిచ్చినవారవుతారు. మొత్తముమీద యిండియాదేశములోని జనసంఖ్యలో హిందువులసంఖ్యయే మిక్కిలి హెచ్చుగా వున్నది. ఇండియాలోని ప్రజలలో 100 కి 75 మంది హిందువులే- అన్నవిషయ మందరికి బాగా తెలిసేవుండి గనుక యిండియాలో యిప్పుడు వివిధ మతములవారికి యేర్పడిన విభేదములను తొలగించుటకు ఆయా మతములవారి జనసంఖ్యలనుబట్టి రాష్ట్రములను విభజించుట సరియైనపద్ధతికాదు. దీనివల్ల దేశమును అనేక ఖండములుగా విభజించుటయే ఫలితమవుతుంది. రోగికి వ్యాధివల్ల కలుగుతూవున్న బాధ కంటె యెక్కువబాధను కలిగించే చికిత్సను చేయుట యెట్టిదో దేశమును అనేక ఖండములుగా విభజించుటకూడా అట్టిదే.

విజ్ఞాన విషయములందు స్వాతంత్ర్యము

కనుక యీవిభేదములను తొలగించుటకు వివిధమతములకు సంపూర్ణమైన విజ్ఞాన,స్వపరిపాలన ముండుటకు అన్ని పార్టీలవారును అంగీకరించుటయే చాలా వుత్తమమైన పద్ధతి. దీనివల్ల దేశములో చీలికలు కలుగవు. ఇది మిక్కిలి సమగ్రమైన పద్ధతి. ఇండియా దేశములో అన్ని రాష్ట్రములున్న, అన్ని సంస్థానములున్ను కూడా కలిసి రాజకీయముగా అఖండ హిందూస్థానమే అయివున్నది. బ్రిటను కొరతనమువారు దాదాపు నూరేళ్లనుంచి యిండియాను అఖండదేశముగానే అంగీకరించి పరిపాలిస్తూవున్నారు. వారు యిండియాలో అన్ని సంస్థానములమీదను కూడా తమ సమగ్ర సార్వభౌమత్వాధికారమును పట్టుచలతో అమలుజరుపుతున్నారు. ఈ కొరతనమువారు అప్రతిహతమైన తమ సమీకరణపద్ధతికంద యీ సంస్థానము లన్ని కూడా చేరివుండేలాను చేయగలిగారు. తమ పరిపాలనలో నుంచి ఒక్కరాష్ట్రమైనా ఒక్క సంస్థానమైనా విడిపోయేలాను ప్రోత్సాహపరుచుటకు యీ ప్రభుత్వమువారు సంసిద్ధులుగా వున్న స్థైన్నయేమీ కూడా కనబడలేదు. కనుక యీ కొరతనమువారు యిండియాలో సాధించగల యీ సమీకరణపద్ధతిని భంగపరుచుటకు మన మిప్పుడు ప్రయత్నించగూడదు. సమగ్ర భారతదేశముపట్ల ప్రతి మతమువారున్ను, ప్రతి సంఘమువారున్ను ఆత్యధికమైన అభిమానమును కలిగివుండేలాను చేయుటకు మీకందరికిన్ని సంపూర్ణమైన సంతృప్తిని కలిగించదగిన మరియొక సమగ్రమైన విధానముకొరకు మనము ప్రయత్నించవలెను.

శాసనసభలు మతవిషయాలు

ఆయామతములవారు తమకు విషయములు తమకు ముఖ్యతమములని ప్రకటిస్తున్నారో వాటిని తక్కిన మతములవారంగీకరించ జాలకపోయినప్పటికన్నీ వాటిని గౌరవించక తప్పదు. ప్రజల చేత యెన్నుకోబడిన శాసనసంఘములలో అత్యధిక సంఖ్యాకుల అభిప్రాయముప్రకారమే నిర్ణయములు జరుగుతూ వుంటాయి అనగా, బజారిటీ పార్టీవారి పరిపాలన మేర్పడుతుంటగనుక ఆయామతములవారు తమకు ముఖ్యతమములని ప్రకటించిన విషయములమీద శాసనసంఘములకు అనగా మెజారిటీపార్టీకి అధికార ముండగూడదు కనుక విషయములో అన్ని మతములవారికిన్ని స్వపరిపాలనాధికారం వుండవలెను. ఇందుకు అన్ని పార్టీలవారున్ను అంగీకరించవలెను. రాజ్యాంగ విధానములో యీ విషయము మిక్కిలి స్పష్టముగా వుండవలెను.

భాష, జాతి, మత స్వాతంత్ర్యము

భాష, జాతి, మతము ఈ మూడు విషయములలో మాత్రమే విభేదములన్ని కూడా కలుసుతాయి.

1. భాష విషయములో ప్రతి సంఘమునకు రక్షణ వుండవలెను. వారి కిష్టమున్న భాషలో వారు మాట్లాడుకొనుటకున్ను, వారి కిష్టమున్న అక్షరములలో వ్రాయుటకున్ను వారికి స్వాతంత్ర్యముండవలెను. వారి మాతృభాషలోనే వారి విద్య నేర్పవలెను. భారతప్రభుత్వమునకు ధనమున్నదో వారు తమ ధనములోనుంచి ప్రతిసంఘము వారి భాషలకున్ను వారిభాషలో చదువు చెప్పుటకు ప్రత్యేకముగా ప్రాథమికపాఠశాలల నేర్పరచవలెను.

2. ప్రతియతమునకున్ను యిప్పుడుకూడా రాజ్యాంగవిధానములో రక్షణలున్నాయి ఇవి యితరపైకికూడా వుండవలెనని ప్రత్యేకముగా చెప్పవలసివస్తుంది. పైకికముగా నిండ్యములుగాని మతసంబంధములైన పనులను ప్రత్యేక స్థలములలోను బహిరంగ స్థలములలోను ఆయా మతములవారు చేసుకొనుటకు వారికి స్వాతంత్ర్యముండవలెను. టర్కీదేశములోని రాజ్యాంగవిధానములో అన్ని మతములకున్ను యీ స్వాతంత్ర్యమియ్యబడెను.

3. ప్రతిజాతికిన్ని వ్యక్తిసంబంధములైన నియమములు, వాడుకలు, నడవడికలు మొదలైనవి ప్రత్యేకముగా వుంటాయి. ఇవి వంశపారంపర్యముగా వస్తూవుంటాయి. ఆయా జాతులకిని సాంఘికముగా ప్రత్యేకలక్షణములుగా భావించబడుతున్నాయి. వీటిని మార్చుటకున్ను రద్దుచేయుటకున్ను జాతీయ సాంఘిక ఐకమత్యమును భంగపరుచుటకున్ను తగిన శాసనములను చేయుటకు శాసనసంఘముల కధికార ముండగూడదు. ప్రతిసంఘములోను ఆసంఘమువారే సంఘసంస్కరణమును జరుపవలెను. కనుక శాసనసంఘములవారు సంఘసంస్కరణసంబంధము లైన శాసనములను కూడా చెయ్యగూడదు. ఒక సంఘములో వివాహములు వారసత్వము మొదలయినవాటికి సంబంధించిన చట్టములను ఆసంఘమువారు మాత్రమే చెయ్యవలెను.

ఇతర అన్ని విషయములలోను ప్రజాయత్తపాలన

తక్కిన అన్ని విషయములలోను తామందరున్ను భారతదేశపౌరులే అని అన్ని తెగలవారున్ను కూడా అంగీకరించవలెను. ఆర్థిక విషయములు, సర్వజనసామాన్య విషయములు, స్వయసాయము, పరిశ్రమలు, వాణిజ్య వ్యాపారములు, శాంతిక్రమములు, మొదలైన తక్కిన అన్ని విషయములున్ను అన్ని జాతులవారికిన్ని అన్ని మతములవారికిన్ని సమానమైనవే గనుక వీటివిషయములో కలిసి పని చేయుటకు దేశీయులందరున్ను మనఃపూర్వకముగా అంగీకరించవలెను. వీటి విషయములో ప్రజాప్రభుత్వవిధానము నవలంబించవలెను. అనగా, శాసన సంఘములవారు శాసనములను చేయవలెను. ఈ స్కీముకు అన్ని పార్టీలవారున్ను అంగీకరించిన యెడల ప్రజాప్రభుత్వవిధానములో గల లోపములు తొలగిపోతాయి. మెజారిటీ పార్టీవారు క్రూరముగా పరిపాలిస్తారని మైనారిటీ పార్టీలవారు భయపడుటకు కారణముకూడా తొలగిపోయింది. శాసనసంఘములకు నిరంకుశాధికార ముండదు. పైని తెలుపబడినవిషయములలో వారు కల్పించుకొనజాలరు. అందువల్ల అన్ని మతములవారున్ను సంఘములవారున్ను సంతోషపూర్వకముగా జాతీయ ప్రభుత్వములో చేరుతారు. వీరందరున్ను యేకీభవించి దేశములో నిజమైన ప్రజాప్రభుత్వము నేర్పరుస్తారు. దాని కధికమైనబలము లభించేలాను చేస్తారు. అందువల్ల ప్రపంచ రాజకీయములలోను విశ్వజాతీయ సంఘములోను యిండియాకు సమానగౌరవముగల స్థానముకూడా లభిస్తుంది.

జిన్నాగారి సంశయాలు

ఈ స్కీమును గురించి జిన్నాగారితో మాట్లాడుటకు నాకవకాశము లభించింది. "సెంట్రలు గవర్నమెంటులో హిందువుల సంఖ్య హెచ్చుగా వున్నయెడల యీ రక్షణలు చట్టములో వున్నప్పటికిన్ని అవి ఆచరణలోనికి రావు. ఇవి చట్టములలో నామమాత్రముగానే వుంటాయి." అని జిన్నాగారన్నారు. జిన్నాగారి సంశయములను తొలగించుటకు తగినపద్ధతిని కనుగొనుట అసాధ్యమైనపని కాదు. ఈ రక్షణలు న్యాయ శాసనములలోను రాజ్యాంగ విధానములోను కూడా వుండవలెను. ఈ రక్షణల నన్నిటిని సరిగా అమలుజరిపేలాను చూచుటకు ప్రత్యేకముగా సుప్రీముకోర్టు వంటి న్యాయస్థానముల నేర్పరచవలెను. ఈ మధ్యకూడా రాజ్యాంగవిధానములోనే వుండవలెను. తమ రక్షణలకు భంగము కలిగినట్లు ఒక అల్పసంఖ్యాకసంఘమువారు తలచినప్పుడు వారు న్యాయస్థానమువారికి తెలియజేసి న్యాయమును బడయవచ్చును ఈ సుప్రీముకోర్టులో న్యాయాధిపతులందరున్ను యేదో ఒక మతమునకుమాత్రమే చెందినవారుగా వుండగూడదు. ఇప్పుడు యిండియాలోవున్న ఫెడరలుకోర్టులో తమకు న్యాయము జరగడములేదని హిందువులెన్నడూ ఆక్షేపించియుండలేదు. దీనిలోని న్యాయమూర్తులలో హిందువుల సంఖ్యయున్ను యున్నదనుట కుదాహరణలు కలవు. ఇప్పుడు యిండియాలోవున్న ఫెడరలుకోర్టులో తమకు న్యాయము జరగడములేదని హిందువులెన్నడూ ఆక్షేపించియుండలేదు. దీనిలోని న్యాయమూర్తులలో హిందువుల సంఖ్యయున్ను యున్నదనుటకు వారికి స్వాతంత్ర్యముండవలెను. టర్కీదేశములోని రాజ్యాంగవిధానములో అన్ని మతములకున్ను యీ స్వాతంత్ర్యమియ్యబడెను.

3. ప్రతిజాతికిన్ని వ్యక్తిసంబంధములైన నియమములు, వాడుకలు, నడవడికలు మొదలైనవి ప్రత్యేకముగా వుంటాయి. ఇవి వంశపారంపర్యముగా వస్తూవుంటాయి. ఆయా జాతులకిని సాంఘికముగా ప్రత్యేకలక్షణములుగా భావించబడుతున్నాయి. వీటిని మార్చుటకున్ను రద్దుచేయుటకున్ను జాతీయ సాంఘిక ఐకమత్యమును భంగపరుచుటకున్ను తగిన శాసనములను చేయుటకు శాసనసంఘముల కధికార ముండగూడదు. ప్రతిసంఘములోను ఆసంఘమువారే సంఘసంస్కరణమును జరుపవలెను. కనుక శాసనసంఘములవారు సంఘసంస్కరణసంబంధము లైన శాసనములను కూడా చెయ్యగూడదు. ఒక సంఘములో వివాహములు వారసత్వము మొదలయినవాటికి సంబంధించిన చట్టములను ఆసంఘమువారు మాత్రమే చెయ్యవలెను.

ఇతర అన్ని విషయములలోను ప్రజాయత్తపాలన

తక్కిన అన్ని విషయములలోను తామందరున్ను భారతదేశపౌరులే అని అన్ని తెగలవారున్ను కూడా అంగీకరించవలెను. ఆర్థిక విషయములు, సర్వజనసామాన్య విషయములు, స్వయసాయము, పరిశ్రమలు, వాణిజ్య వ్యాపారములు, శాంతిక్రమములు, మొదలైన తక్కిన అన్ని విషయములున్ను అన్ని జాతులవారికిన్ని అన్ని మతములవారికిన్ని సమానమైనవే గనుక వీటివిషయములో కలిసి పని చేయుటకు దేశీయులందరున్ను మనఃపూర్వకముగా అంగీకరించవలెను. వీటి విషయములో ప్రజాప్రభుత్వవిధానము నవలంబించవలెను. అనగా, శాసన సంఘములవారు శాసనములను చేయవలెను. ఈ స్కీముకు అన్ని పార్టీలవారున్ను అంగీకరించిన యెడల ప్రజాప్రభుత్వవిధానములో గల లోపములు తొలగిపోతాయి. మెజారిటీ పార్టీవారు క్రూరముగా పరిపాలిస్తారని మైనారిటీ పార్టీలవారు భయపడుటకు కారణముకూడా తొలగిపోయింది. శాసనసంఘములకు నిరంకుశాధికార ముండదు. పైని తెలుపబడినవిషయములలో వారు కల్పించుకొనజాలరు. అందువల్ల అన్ని మతములవారున్ను సంఘములవారున్ను సంతోషపూర్వకముగా జాతీయ ప్రభుత్వములో చేరుతారు. వీరందరున్ను యేకీభవించి దేశములో నిజమైన ప్రజాప్రభుత్వము నేర్పరుస్తారు. దాని కధికమైనబలము లభించేలాను చేస్తారు. అందువల్ల ప్రపంచ రాజకీయములలోను విశ్వజాతీయ సంఘములోను యిండియాకు సమానగౌరవముగల స్థానముకూడా లభిస్తుంది.

జిన్నాగారి సంశయాలు

ఈ స్కీమును గురించి జిన్నాగారితో మాట్లాడుటకు నాకవకాశము లభించింది. "సెంట్రలు గవర్నమెంటులో హిందువుల సంఖ్య హెచ్చుగా వున్నయెడల యీ రక్షణలు చట్టములో వున్నప్పటికిన్ని అవి ఆచరణలోనికి రావు. ఇవి చట్టములలో నామమాత్రముగానే వుంటాయి." అని జిన్నాగారన్నారు. జిన్నాగారి సంశయములను తొలగించుటకు తగినపద్ధతిని కనుగొనుట అసాధ్యమైనపని కాదు. ఈ రక్షణలు న్యాయ శాసనములలోను రాజ్యాంగ విధా

వేరుశనగ గిడ్డంగులు

మదరాసు, సెప్టెంబరు 26:—

ఇండియా ప్రభుత్వంవారు వేరుశనగ పండించు రయితుల సహాయార్థమై బహుగిడ్డంగులు ఏర్పాటుచేసియుండిరి. బ్రిటిషు ప్రభుత్వంవారు ఇండియానుండి కొన్న వేరుశనగ పరకును, ఇండియామార్కెటులో ఉన్న ధరకును గల వ్యత్యాసం చేర్చి యీనిధి ప్రోగుచేసిరి. ఈ నిధినుండి రయితుల కుపయోగమగు గిడ్డంగులకు గ్రాంటులు చేయుచుండిరి. కొన్నిచోట్ల వేరుశనగ గిడ్డంగులు కట్టుటకు యీ స్కీములకుచేసినదే. ఈవత్సరంతుదినాన 15 స్థలములందు గిడ్డంగులు రూ 4,56,200 ఖర్చుతో నిర్మింపదలచిరి. తరువాత 30 స్థలములందు నిర్మించబడును. ఈ గిడ్డంగులలో ఎలుకలు రాకుండాను, ఎండపోసుకొనుటకు చప్టాలు కట్టబడును. సహకారసంఘములున్నచోట నవియే యీగిడ్డంగులను నిర్వహించును. మిగిలినచోట్ల ప్రభుత్వవ్యవసాయ శాఖవారే నిర్వహింతురు.

ముందుగా గిడ్డంగులు నిర్మింపబడుచోట్లు:—బెజవాడ, నందిగామ, ఆకానీ, నంద్యాల, కర్నూలు, తాడిపత్రి, ఆరిగట్టి, అరియలూరు, పల్మనేరు, ఉలందూరుపేట, విల్లుపురం, పృథ్వానలం, తిండివనం, తిరుకోయిలూరు, కడలూరు.

ఉచితము

పెట్టుబడిలేకుండ, తీరికసమయంలో, స్వగ్రామములోనే నెలకు రు 75/- లు మొదలు రు 250/- లవరకు సంపాదించుకోవలచినవారు వివరాలకు మాకు వ్రాస్తే ఉచితంగా పంపుతాము. 1(2-85)

అమెరికన్ న్యూగోల్డ్ కంపెనీ, పో. బా. 61 (A.P.D.) లాహోరు.

AMERICAN NEW GOLD CO., P.B. 61 (A.P.D.) Lahore (India).

గుఱ్ఱంమార్కు

అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది

అరుదైన అరేబియాదేశపు రహస్యం. సత్యం, తత్వజ్ఞానంతో నిబిడీకృతమైంది. ఒక్కమోతాదుతో మీకు దాగిన శక్తిసామర్థ్యాలు తెలుస్తవి. దీనిని వాడి లాభం పొందండి.

AHMEDANJAN DEPOT,
BEZWADA.

అహ్మదాంజన్ డిపో, బెజవాడ.

జాంబక్‌ను వాడి మీ కాలి సంకటములను పోగొట్టుకొనుడు

ప్రతిరాత్రి దానితో మర్దన చేయుడు

బాధ కల్గించు పాదములకు, వాచిన చీల మండలములకు జాంబక్‌తో సాటి వేరొకటి లేదు. అనుదినము దీనితో చీల మండల క్రింద, అరికాళ్లకు, వ్రేళ్లనడుమ మర్దనచేయుడు. జాంబక్‌లోని పరిశుభ్రమైన మూలికా తైలములు చర్మములోనికి సులభముగా యింకి నొప్పిని మంటను త్వరలో తగ్గించును. కాయలను పోగొట్టును, పసర్లను మాన్పును తిర్గి మీకు సుఖమును పొందుదురు. జాంబక్ 1 రూ॥ లేక రూ 240 సబ్బు రూ1/- పౌడరు రూ 1/-

ఏజంట్లు:—

మెసర్సు:-దాదా & కో., పి. టి. మద్రాసు.

ఎల్లప్పుడు జాంబక్‌నే వాడుడు

ZAM-BUK

జంతువుల క్రొవ్వుకలియనిది.

చురుకైన వ్యక్తులు—

బ్రిల్‌క్రీమ్

జిగురులేకుండేనునుపుగా ఉంచును

జీవితంలో ఏ విషయానికైనా చురుకుదనం మంచి పనిచేయును. చురుకుదనంగా కన్పించేందులకు బ్రిల్‌క్రీమను ఉపయోగించుటకంటె వేరుమార్గం లేదు. బ్రిల్‌క్రీమ్ యొక్క ఒక్కబొట్టు ఎటువంటి జట్టునైనా సరియే మంచి ఆకారములోనికి తీసికొని వచ్చును. బ్రిల్‌క్రీమ్‌లో హానికరమగు వస్తువులు ఏమియులేవు. కడుపులో అంటుకొనియుండే వస్తువులు చక్కెర, పిండి, సబ్బు వగైరా ఏమియులేవు. చురుకుగా ఉండును—ఈ రోజునుండి బ్రిల్‌క్రీమను ఉపయోగించుము.

బ్రిల్‌ఫోం పౌడరును వాడిచూడుడు—పూర్తిగా మలినమును పోగొట్టి శిరోజములను మృదువుగాను ఆందముగాను తయారుచేయును.

శిరోజములకు మంచి అందమునిచ్చునటువంటిది.

బ్రిల్‌క్రీమ్ తయారీదారులు లిమిటెడ్—అందరు వారిచే ఇచ్చట్లలో నమూనాచేయబడినది.

సవరణ

మార్కాపురం డి॥ ము॥ కోర్టులో O. S. 242/40 I. A. 547/42

ఆంధ్రపత్రికలో 26-9-42 తేదీ శనివారము నాడు 2 వ పేజీయందు ప్రకటించిన సదరు పై నోటీసులో వాయిదా 10-10-42 బదులు 20-10-42 అని చదువుకోవలెను.



ఎక్కువ లాభాలెట్టుకొని ఎక్కువకాలము నిలకడగా వృద్ధిలోనికి రావలెనను మీకు సంతానోత్పత్తి, జీవితార్థ్యము ఆత్యవసరము.

క్రమముగా వాటర్ బరీస్ కాంపౌండు సేవింపుము. నిత్యము మీకు బలము, పటుత్వము ప్రసాదించును. దీనిలోని లోహము, క్షారము, శరీరపోషణకు అవసరమగు తేదిశర పదార్థములు మీ శరీరములోని రక్తమును వృద్ధిగా కొలగించి, సంతానోత్పత్తి, పటుత్వము, జీవితార్థ్యము చేకూర్చును.

శక్తివంతులు మీ ఆరోగ్యమును కాపాడుకొని బలవంతులుగా జీవితమును గడపగలరు. వాటర్ బరీస్ కాంపౌండు సీసాను కొనుడు. రెండువైళాల 8 ఔ॥ 16 ఔ॥ సీసాలు.

లోజోపుప్పలేహ్యం

మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని హరించి కాలవిశేషనమును చక్కగా కలిగించును. 1 తులకబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0

పి. శి. ఏ. అండు కంపెని, No. 2. ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా

డా॥ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి

వారి ఔషధములును, గ్రంథములును, అనుభూత ఔషధములును, లోకప్రసిద్ధములు. కావలసినవారు వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. మరియు వారి స్టాకిస్టుల అందరివద్ద కూడ లభింపగలవు.

—: చర్మ సబ్బులు :—

ఆంధ్రుల అభ్యున్నతికి మూలకారణం. ఆంధ్రులకు ప్రియమైన సబ్బులు.

ఇందులో వ్రాయుగాని ఇవి జీవితాపకరములైన వస్తువులుగని చేరదు.

ఆంధ్ర { సినిమా తారలచేతను. రేడియో తారలచేతను

పేరుగాంచిన సబ్బులు.

వివరములకు: గ్రేట్ యిండియన్ సోప్ వర్క్సు జి. టి. మదరాసు.

FREE

RADIUM CHEMICAL GOLD

Wanted Agents every where. Particulars Free.

Persons willing to have a Sample Set containing 6 Tolas R C. gold 2 Earings, 2, Bangles 2, Rings must send -19/ Stamp or M O. in advance for Packing & Postage.

ALLIED TRADERS P.B. N° 261 LAHORE

నాగపూరు అల్లరుల పర్యవసానం

—(*)—

అయిదుగురికి మరణదండన

నడియాడులో వారపత్రికానిషేధం

(అసోసియేటెడ్ ప్రెస్)

నాగపూరు, సెప్టెంబరు 27:— నాగపూరులో అల్లరులు చేసిన వారలపై తేబడిన కేసులయొక్క మొదటి విచారణలో స్పెషలుజడ్జి, టి. డబ్ల్యూ. బికెండన్ గారు మొత్తం 9 మంది ముద్దాయిలకు శిక్ష విధించిరి. 5 గురికి మరణదండన 4 గురికి యావజ్జీవశిక్ష విధింపబడెను. ముద్దాయిలు బాలగోవిందు అనే పోలీసు బంట్రోతును చావమోదినట్లును పోలీస్టేషను తగులబెట్టి ప్రభుత్వఆస్థిని నాశనమొనర్చినట్లును మూడు తుపాకులను మందుగుండును కొంగిలించినట్లును వారిపై నేర మారోపింపబడెను. ప్రాసిక్యూషనతరపున 35 సాక్షులను జడ్జి విచారించెను.

బిలాస్పూరులో 54 అరెస్టులు

బిలాస్పూరు, సెప్టెంబరు 27:— న్యాయవాదులు శ్రీ యం. డి. శర్మ, శ్రీ యస్. పి. దూబే గార్లను దేశరక్షణ నిబంధనల క్రింద పోలీసులు అరెస్టుచేసిరి ఇప్పటివరకు యిక్కడ జరిగిన అరెస్టుల మొత్తం 54.

బొంబాయి:

కాంగ్రెసు కౌన్సిలుపార్టీ కార్యదర్శి అరెస్టు

బొంబాయి, సెప్టెంబరు 27:— శ్రీ శాంతిలాలు షా. సాగరు బొంబాయి శాసనసభ కాంగ్రెసుపార్టీ కార్యదర్శి కార్ అనుచోట నేడుదయమున దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టు గావింపబడిరి.

ప్రతిమాసం జరిగే జాతీయ పతాకోత్సవం జరుప యత్నించినందుకు ఒక బాలికతో సహా 27 మందిని పోలీసులు ఒక గంటలోగా నగరమున పలుచోట్ల అరెస్టుచేసిరి.

తపాలాఫీసుకు నిప్పుపెట్టు యత్నము

అహ్మదాబాదు, సెప్టెంబర్ 27:— ఘీకాంతా సబ్ పోస్టాఫీసుకు నిప్పుపెట్టు యత్నం నిన్నరాత్రి జరిగెను. దీనివల్ల నష్టమేమీ కలుగలేదు. పోలీసులు 20 మందిని అరెస్టుచేసిరి.

సైనికదళమొకటి శుక్రవారం నాడు అహ్మదాబాదు జిల్లాలో మూడుగ్రామాలలో గస్తీతిరిగెను. ఈ దళము మరికొన్ని గ్రామాలకు నేడు వెళ్లుచున్నది.

సంయుక్తరాష్ట్రం:

బస్తీలో అరెస్టులు

లక్నో, సెప్టెంబరు 27:— ఒక స్కూళ్లే సబ్-ఇన్‌స్పెక్టరును మరి 4 గురిని ఆక్షేపణీయమైన కరపత్రాలు పంచిన నేరమునకై బస్తీలో పోలీసులు అరెస్టుచేసిరని తెలుస్తున్నది. కొన్ని కాంగ్రెసు రికార్డులు నీరులేనియొకబావిలో ఉక్కుపెట్టెలం దుంచినట్లు పోలీసులు ఆచూకీ పట్టినట్లుకూడా తెలుస్తున్నది.

బెంగాలురాష్ట్రం:

బరద్వాన్‌లో 17 అరెస్టులు

బరద్వాన్, సెప్టెంబరు 27:— ఈవారాళ ఉదయం మితపుకరు మొహల్లాలో రెండు ఇండ్లను పోలీసులు సోదాగావించి 17 మందిని అరెస్టుచేసిరి. నిందాస్పదమైన కొంతవాఙ్మయమును పట్టుకొనిరి.

బరద్వాన్ సివిలుకోర్టులో జాతీయపతాకోత్సవం జరిపిన యిద్దరు విద్యార్థులను పోలీసులు వెదకుచుండి యీవారాళ ఉదయం అరెస్టుచేసిరి.

జమాల్పూరులో యిటీవల అల్లరులుచేసిన వారిలో 10 మందిని పోలీసులు అరెస్టుచేసి బరద్వానుకు తీసుకొనివచ్చిరి.

ప్లీడర్లకు శిక్ష

దినాజ్‌పూరు, సెప్టెంబరు 26:— అక్రమసభలు జరిపి ప్రసంగాలొసగిన నేరమునకై స్థానిక న్యాయవాదులగు శ్రీయుతులు నరేంద్రమోహన్ సేన్, లోకేంద్రమోహన్ సేన్, ప్రభాత్ నాథ్ సేను గుప్తగార్లకు దేశరక్షణ నిబంధనలక్రింద నాలుగేడి బకసంవత్సరం కఠినశిక్ష నిన్నటిరోజున విధింపబడెను.

యువకుల ప్రదర్శనాలు

బంకూరా, సెప్టెంబరు 26:— అనేకమందియువకులు కాంగ్రెసు జెండాలతో జయధ్వానాలు గావిస్తూ నిన్న మధ్యాహ్నం మునిసిపలు ఆఫీసు ఎదుట ప్రదర్శనం గావించిరి.

మునిసిపలు కమిషనర్ల సభ జరుగుచుండిన హాలులో వారు ప్రవేశించి కమిషనర్లు తమ పదవులకు రాజీనామా లిచ్చి ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండిస్తూ తీర్మానం గావించాలని కోరిరని తెలుస్తున్నది. కొందరు యువకులు కాంగ్రెసు జెండాను మునిసిపలు భవనంమీద ప్రతిష్ఠించిరి. తర్వాత అందరు కాంగ్రెసు ఉద్యోగవాక్యాలను కేకలువేస్తూ అక్కడనుండి వెళ్లిపోయిరి. ఈ సంభవముసందర్భమున యిద్దరు యువకులను పోలీసులు అరెస్టుచేసిరి.

యువకులమరొక జట్టు జిల్లాబోర్డు ఆఫీసు మీద జాతీయపతాకమును ప్రతిష్ఠించి వెళ్లిపోయిరి. ఇందునిమిత్తం కూడా పోలీసులు యిద్దరు యువకులను అరెస్టుచేసిరి.

అసాము:

సిల్హెటు కాంగ్రెసు నాయకుల నిర్బంధం

సిల్హెటు, సెప్టెంబరు 26:— పోలీసులు అరెస్టుచేసిన అసాము అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ ఉపనాయకుడు శ్రీఅరుణకుమార్ చందా యం. యల్. ఎ. గారిని యింకా మొగల్బజారు (సిల్హెటు) ప్రముఖ కాంగ్రెసువాదులను కొందరిని సెక్యూరిటీ ఖైదీలుగా అసాము ప్రభుత్వము నేడు సిల్హెటు జైలులో నిర్బంధమున నుంచియున్నది.

ఇద్దరు సిల్హెటు కాంగ్రెసు వాదులకు ఒకరికి 6 మాసాలు, మరొకరికి 9 మాసాల కఠినశిక్షలు దేశరక్షణనిబంధనలక్రింద విధింపబడెను.

రాజకోట

రాజకోట, సెప్టెంబరు 26— 6 విద్యార్థినులను పోలీసులు అరెస్టుచేసి తరువాత వదలివేసిరి. ధర్మేంద్రప్రసంగ కాలేజీని పికెటింగు చేసినందున అరెస్టు గావింపబడ్డ 13 మంది విద్యార్థులు నిర్బంధమున నుంచబడియున్నారు. (అ. ప్రె.)

వారపత్రిక నిషేధం

నడియాడ్, సెప్టెంబరు 27:— 'కర్మభూమి' అను వారపత్రికలో సెప్టెంబరు 14 వ తేదీని ప్రచురణమైన శ్రీ ఇందూలాలు యాజ్ఞిక్ గారి ప్రకటన దోషగ్రస్తమనునదిగా బొంబాయి ప్రభుత్వం తలచిన కారణమున ఆ వారపత్రిక ప్రచురణమును నిషేధిస్తూ ఉత్తరువు గావింపబడెను. పత్రిక ముద్రణాలయమును పోలీసులు సోదాచేసి సెప్టెంబరు 14, 21 తేదీల ప్రతులను అన్నిటిని, యాజ్ఞిక్ గారి ప్రకటన వ్రాతప్రతిని కూడా తీసుకొనిపోయిరి. (అ. ప్రె.)

ఉయ్యూరు పంచదార మిల్లు

—(::)—

అమ్మవలెనని వాటాదారుల తీర్మానము

(మా ప్రత్యేక విలేఖరి)

బెజవాడ, సెప్టెంబరు 25:— ఉయ్యూరు పంచదారమిల్లు యొక్క వాటాదారుల మహాసభ ఈనెల 21 వ తేదీన ఉన్నిపాలెం రాజాగారి అగ్రహారంలో సమావేశమై, మిల్లును యేజాయింటుస్టాకు కంపెనికైనను ఇతరసంస్థకైనను అమ్ముటకు తీర్మానింపబడెను.

డైరెక్టర్లు 8 గురు వాటాదారుల 200 మంది సమావేశమైనారు. శ్రీ చల్లపల్లి రాజాగారు బెజవాడ డిప్యూటీ రిజిస్ట్రారుగారగు జోసెఫ్ రెడ్డిగారుకూడ సభకు వచ్చిరి. 1942-43 సం॥కు తయారుచేయబడిన బడ్జెటును ది 1-7-42 నుండి 31-12-1942వరకు తయారుచేయబడిన సిబ్బంది బడ్జెటును ఏకగ్రీవముగా అంగీకరించినారు.

మిల్లు అమ్మకం

షుగరుమిల్లును సొసైటీ తరపున పనిచేయించుటలేక అమ్ముటా అను విషయము ఆలోచనకు వచ్చెను. గుడివాడ మునిసిపల్ చైర్మన్ అగు శ్రీ తుమ్మల రామబ్రహ్మం చౌదరిగారు మిల్లు ఖరీదు సుమారు 20 లక్షలకు తగ్గకుండను, లాభగడ భాగస్వాములకు లాభము తప్పక కలుగులాగునను యేర్పాటుచేయగల యేకైక సంఘమునకు విక్రయించవచ్చునని సవరణ తెచ్చిరి. అందరు దానిని అంగీకరించిరి.

మిల్లుయొక్క ఖరీదు ప్రస్తుతము ధరలను బట్టి సుమారు 22 లక్షలని అంచనా వేయబడెను. ఈ అమ్మకము వచ్చేనెల 15-వ తేదీలోపుగా జరుగునని తెలియుచున్నది. వచ్చేనెల మొదటివారంలోగా కో-ఆపరేటివు బ్యాంకువారిచ్చిన ఆప్షను పూర్తిగా యిచ్చివేయుదురట. మిల్లును ఒకజాయింటు స్టాకు కంపెని విక్రయించెదరనియు ఈ కంపెని ఆంధ్రులదే యనియు తెలియుచున్నది.

భూశీస్థానములకు డైరెక్టరుల ఎన్నిక

కో-ఆపరేటివు డిపార్టుమెంటువారు చల్లపల్లి రాజాగారిని కాజ లక్ష్మీనారాయణగారిని, అదుసుమిల్లి గోపాలకృష్ణయ్యగారిని మిల్లుపరిపాలనా వర్గములో డైరెక్టరులుగా వుండుటకును నిషేధించుచూ ఉత్తరువుల నిచ్చిరి. వారికిబదులుగా, చెరుకూరి రామనాథబాబును, కోగంటి వెంకట్రామయ్యగారిని, నిమ్మగడ్డ చుగ్గానాగేశ్వరరావుగారిని, డైరెక్టరులుగా ఎన్నుకొనిరి.

గుంటూరులో సభ

ఆదోనిలో అరెస్టులు శిక్షలు

ఆంధ్రదేశ పరిస్థితి

(మా విలేఖరుల వద్దనుండి)

ఆదోనీ అరెస్టులు

బెల్లారి, సెప్టెంబరు 27:— పోలీసువారు లాండ్ల భీమసేనరావుగారిని, పెద్దకడుబూరు జాతీయుడు పి. సంగప్ప రెడ్డిగారిని అరెస్టుచేసి బెల్లారిలో నిర్బంధించినట్లు ఆదోని వార్తలద్వారా తెలియుచున్నది.

144 ఉత్తరువు నుల్లంఘించినందుకు శిక్ష

ఆదోనిలో యస్. వెంకమ్మ అనే ఆమె నల్గురు పురుషులు క్రి. ప్రా. కో. 144 సెక్షను ఉత్తరువు నుల్లంఘించినందుకు ఇం.పి. కోడ్లు 143, 188 సెక్షనుల క్రింద ఆదోని స్టేషనులో సబ్ మేజస్ట్రేటుగారు వెంకమ్మకు 6 మాసముల విడిశిక్షయును, మిగిలినవారి కొక్కొక్కరికి 6 మాసముల కఠిన శిక్షను విధించిరి.

పుంగనూరు తాలూకాలో అరెస్టు

చిత్తూరు, సెప్టెంబరు 27:— పుంగనూరు తాలూకా బట్టంబొడి కొత్తూరు గ్రామములో నిన్నటి దినము చిత్తూరు మాజీ పల్లకు ప్రాసిక్యూటరు శ్రీ ఆర్. వెంకటరెడ్డిగారి తమ్ముడు శ్రీ ఆర్ రామిరెడ్డిగారిని పుంగనూరు పోలీసువారు అరెస్టుచేసి పుంగనూరుకు తీసుకొనిపోయిరి.

కడపజిల్లాలో అరెస్టు

సెప్టెంబరు 27:— పులివెందుల తాలూకా అగడూరు గ్రామవాస్తవ్యుడైన శ్రీ గంగిరెడ్డిగారిని నిన్నటిదినము ఇండియా రక్షణచట్టముక్రింద అరెస్టుచేసి జమ్మలమడుగు సబ్ జయిలులో నిర్బంధమునందుంచిరి.

జాతీయనాయకులను డిటెన్యూలను విడుదల చేయవలెననియు, జాతీయప్రభుత్వము స్థాపనచేయవలెనను తీర్మానములు పలువురు వాండ్లపల్లెలో జరిగినసభలో ఆమోదింపబడెను. జిల్లా కిసాన్ సంఘ అధ్యక్షులైన శ్రీ మోకా వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించిరి.

గుంటూరులో సభ ఆపుదల

గుంటూరు, సెప్టెంబర్ 26:— ఈపట్టణ కమ్యూనిస్టుపార్టీవారు గాంధీ పార్కులో నిన్న బహిరంగసభ పెట్టుచున్నామని కరపత్రములద్వారా తెలియజేసిరి.

ఈసభలో కాంగ్రెసు నాయకులను విడుదల చేయవలెననియు, ప్రభుత్వపు నిరంకుశ చర్యలను ఖండించుచు, తక్షణమే జాతీయ ప్రభుత్వము యేర్పాటుచేయవలెనను విషయములు మాట్లాడబడు నని కరపత్రములద్వారా తెలియజేసిరి.

ఇంతకుపూర్వము జిల్లా కలెక్టరుగారి ఉత్తరువు ఇండియా రక్షణ చట్టము క్రింద సెక్షను 56 అమలులో నున్నది కాబట్టి, పోలీసువారు పెర్మిటింగు పెట్టుటకు వీలులేదని తెలంది, గాంధిపార్కు తలుపులు మూసి ద్వారము వద్దనుండిరి. పార్కులో సభ జరుగలేదు.

విశాఖపట్నం

సెప్టెంబరు 26:— అఖిలభారత ప్రెస్ యూనియన్ కాంగ్రెసువారి ఆదేశానుసారము విశాఖపట్నం హార్బరు అండ్ పోర్టు కార్మికసంఘమువారి యాజమాన్యమున నిర్బంధవిధాన నిరసనగల ఉత్సవము నిన్న జరుపబడెను. సాయంత్రం సెయిన్ గోడ్డు మీదుగా ఊరేగింపు అయిన తరువాత బస్సు స్టాండువద్ద యూనియన్ అధ్యక్షులు శ్రీ విజయకుమార్ గారి అధ్యక్షతను బహిరంగ సభ జరుగుచుండెను.

నిర్బంధములను నిరసించును జాతీయ ప్రభుత్వ మేర్పడవలెనని కోరును తీర్మానం గావింపబడెను.

నెల్లూరు జిల్లా బోర్డు

స్పెషలు ఆఫీసరు నియామకం

నెల్లూరు, సెప్టెంబరు 26:— నెల్లూరుజిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగా శ్రీ పానకా గోవిందరెడ్డిగారికి నెలకు 5 వందల రూపాయల జీతముపై ప్రభుత్వము వారు నియమించిరి. శ్రీ గోవిందరెడ్డిగారు యిటీవలే అనేక సంవత్సరములు నెల్లూరు జిల్లాబోర్డు ఉపాధ్యక్షులుగను, అధ్యక్షులుగను నుండిరి.

ఎక్సైసు లైసెన్సింగు బోర్డు

ఎన్నిక

మద్రాసు, సెప్టెంబరు 28:— ఆంధ్రప్రదేశ్ ఆల్ కాలుస్సు లిమిటెడ్ పక్షమున మద్రాసువారు ఎక్సైసు లైసెన్సింగ్ బోర్డు సభ్యులుగా శ్రీ కాపాల్ల వంపట్టి సెట్టిగారి పేర్లు కొనబడినట్లు ప్రకటింపబడినది.

కిన్వాకు తూర్పుగా పోరాటం

యూనాను పరగణాపై అమెరికను విమానదాడి

బొంబాయి, సెప్టెంబరు 26:— చైనాలోని చిక్యాంగు పరగణాకు సుముఖపట్టణమైన కిన్వానగరమునకు యీశాన్యంగా 50 మైళ్ల దూరములో నున్న క్వెలిన్ చైనాసేనలు ముట్టడించుచున్నవి. కిన్వాకు ఈశాన్యంగా 75 మైళ్ల దూరంలో ఉన్న టాంగసీమను కూడా చైనాసేనలు ముట్టడించుచున్నవి. కిన్వాకు ఆగ్నేయంగా 25 మైళ్లదూరంలో ఉన్న యాంగటాంగనుంచి వచ్చుచున్న మరొక చైనాసేన టాంగ యాంగును దాటిపోవుచున్నది. నింగ్పోకు ఆగ్నేయంగా 52 మైళ్ల దూరంలో ఉన్న ప్రదేశానికి ఆ చైనా సేన చేరినది.

యూనానుపరగణాపై అమెరికను విమానదాడి

చైనా దక్షిణ ప్రాంతంలోని యూనాను పరగణాలో జపానువారి ఆక్రమణలో నిన్న కొన్ని ప్రదేశాలమీదను, ఇండోచైనాలోని కొన్ని ప్రదేశాలమీదను అమెరికను విమానాలు దాడిజేసి బాంబులను వేసెను. యూనానులోని జపానుసేనల మోటారు శకటశ్రేణులపై బాంబులువేసి నాశనం చేసెను. 30 మోటారులారీలలో 12 లేదా 20 ధ్వంసమైనది. లుంగలింగ-హెంగ్యాంగోడ్డు యూనాను పరగణాలోని నైరృతిభాగంలో ఉన్నది. ఈ రోడ్డుమీదనే ఆ మోటారు లారీలు సెప్టెంబరు 22 తేదీని ధ్వంసం చేయబడెను. 25 తేదీని ఇండోచైనాలోని హానాయి విమానాశ్రయంమీద అమెరికను బాంబువిమానాలు బాంబులువేసెను. జపాను విమానాలు ఎదిరించి పోరాడెను. వానిలో మూడు నాశనం చేయబడెను. రెండు బహుశః నాశనమైయుండగలవు. చాలా చెడగొట్టబడెను. అమెరికను విమానాలు ఏమీ నష్టపడలేదు.

చుంకింగు, సెప్టెంబరు 26:— చైనా ఉత్తరప్రాంతమున చైనాలోనుంచి రష్యాసుపోవు మార్గములోని సరిహద్దు పరగణాలోని సూయి యూయాను మధ్యభాగంలో వున్న కావోటాన్లియాంగమీదకు జపానుసేన దండెత్తి వచ్చెను. ఆజపానుసేనతో చైనాసేనలు పోరాడెను. జపానుసేనకు చాలానష్టము కలుగజేయబడెను.

క్వాంగుటంగు హూపే పరగణాలలో పోరాటం

చుంకింగు, సెప్టెంబరు 27:— క్వాంగుటంగు పరగణాలోను, హూపే పరగణాలోను చైనాసేనలు జపానుసేనలను వెనుకకు తరిమివేసెను. ఉత్తర కియాంగ్సు ప్రాంతంలో కూడా జపానుసేనలు వెనుకకు తరిమివేయబడెను.

అన్వీ పరగణాకు సమీపంలో కియాంగ్సీ పరగణా ఉత్తరప్రాంతంలో జపానుసేనలు ఉన్న ప్రదేశాలమీద కు చైనాసేనలు దండెత్తెను.

ఒక జపానుసేనాని హతుడగుట

చుంకింగు, సెప్టెంబరు 27:— బెట్టి సెంటు జనరలు సాకాయిను అను జపానుసేనాని (15 జపాను డివిజను సేనాధిపతి) చిక్యాంగు పరగణాలోని లాంఫీ నగరవీధులలో జరిగియుండిన పోరాటములో హతుడయ్యెనని నేడు ఆదివారం చెల్లడింపబడెను.

సింకియాంగు చైనా తుర్కి స్థానములో నున్నది. చైనా తుర్కి స్థానము చైనా పడమటి కొనమున్న రాష్ట్రము.

హైకోర్టు అప్పీలుటు రూల్సు సవరణ

మదరాసు, సెప్టెంబరు 28:— మదరాసు హైకోర్టులో అప్పీళ్లకు అచ్చు డిపాజిట్టు చేయు విషయములో రూల్సు సవరణ చేయబడినవి.

పాతరూల్సు ప్రకారం ఫస్టు అప్పీలుకు రూ. 10 లు కట్టవలసివుండ యిప్పుడు 25/- రూ॥లు కట్టవలెను.

సెకండు అప్పీలుకు కట్టవలసిన మొత్తం రూ. 7/- నుండి రూ. 25/- లకు మిసిలేనియసు అప్పీళ్లకు రూ. 5/-ల నుండి రూ. 12/- లకు రివిజనులకు రూ. 5/-ల నుండి రూ. 10/- లకు పెంచిరి.

సవరణలు రూల్సు అమలులోనికి వచ్చినవి.

రాకపోకలు

మద్రాసు, సెప్టెంబరు 28:— రావు బహదూరు యు. రామారావుగారు మదరాసు కార్పొరేషను అధ్యక్షులు కోయంబత్తూరు కు, టి. ఆర్. రామచంద్రరావు ఉపకమిషనరుగా, టి. ఎ. రామలింగం చెట్టియారు కోయంబత్తూరు కు నిన్న పోయారు కాలం పోయిరి.

బి. బి. నర్మదాబాయి సేవలకు సర్వీసు లేకుండ త్రిబ్యూనలు పద్ధతికి ఆఫీసు నిమ్మకు నిన్న ఉదయం పోయిరి.

రాష్ట్రంలో ఎ. ఆర్. పి. ఏర్పాటులు

శిక్షణ పొందినవారి సంఖ్య వివరాలు

మదరాసు, సెప్టెంబరు 28:— ఆగస్టు నెలాఖరు నకు మదరాసు నగరంలో పూర్తిగ శిక్షణపొందిన వార్డనులు 1443, జీతాలపై నియమింపబడినవారు 1826 గలరు. ఇంకను 119 మంది వాలంటీరులు, 249 జీతాలవారు శిక్షణ పొందుచున్నారు. క్రొత్తవారు చేర్చుకొనబడుచున్నారు.

1018 జీతాల మెసెంజర్లు మొదటి తరగతి శిక్షణ పూర్తి చేసిరి. 255 మంది స్టాఫ్ మెసెంజరులు శిక్షణ పొందుచున్నారు. నగరంలో 28 ప్రథమ చికిత్స కేంద్రాలు, 14 డాక్టరులు, 8 నర్సులు, 35 గురు సహాయకులు గలరు. తిరిగి పనిచేసే ప్రథమ చికిత్స దళాలు 5 గలవు. అవి కాక 92 ప్రథమ చికిత్స, 30 రెస్క్యూ పార్టీలు గలవు. వీటిని యెక్కువచేయ దలంచుచున్నారు.

విశాఖపట్నంలో

ఎ. ఆర్. పి. సర్వీసుల శిక్షణ వడిగ జరుగుచున్నది. ఆగస్టులో స్త్రీల ఐచ్ఛిక దళం ఏర్పాటుచేయబడింది. 4850 రక్షణ గోతులు త్రవ్వబడెను. 87 వరండా గదులు యేర్పాటుచేయబడెను. ఇంకనూ కట్టబడుచున్నవి.

ఆగస్టులో 24 గౌరవ వార్డనులు చేరిరి. వారితో మొత్తం 301 అయినారు. ఇతరచోట్ల ఏ. ఆర్. పి. పనులు బాగానే జరుగుచున్నవి.

ఏ. ఎం. ఎస్. ఎం. రైల్వే సలహా సంఘం 25 వ తేదీ సభచేసి గుంటకలు స్టేషనులో స్థానమరుసు దొన్లు కట్టుట, త్యాగరాయ నగరంలో పోస్టులుఆఫీసు తెరచుటగూర్చి చర్చించి ప్రస్తుత పరిస్థితులలో వీలుకాదని నిశ్చయించిరి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 28:—		12-30 గం.
పవరను 1-కి	(టోకుధర)	42-8-0
పవరను 1-కి	(చిల్లరధర)	42-10-0
పెట్లా బంగారు	(తులం)	57-0-0
గోల్డుమూసా తులము 1-కి		56-6-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	92-8-0
బారు వెండి ,,	(వాయి)	
వెండి తులం	1-కి	0-15-

శ్రీ గనోక్సెల్ అన్నిచోట్ల దొరకును

అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును.

ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

—: విలాస మార్పు :—

పి. వి. రాజన్ & కంపెనీ,

మదరాసు నత్యం & R. S. సుగంధ ముక్కపొడి తయారు చేయువారు

నెం. 10, అరుణాచలరెడ్డి వీధి, అరక్కోణం N. A. Dt

ఈ విలాసమునకు జాబు వ్రాయుటకు కోరుతున్నాము.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

నోటీసు

మద్రాసు - బెంగుళూరు ఎక్సుప్రెస్ నెం. 23, బెంగుళూరు-మద్రాసు ఎక్సుప్రెస్ నెం. 24, 1942 సం॥ అక్టోబరు 1 వ తేదీనుంచి ఆవడిలో నిలచును. కాని 3-వ తరగతి ప్రయాణీకులుగాని, 3-వ తరగతి సీజన్ టికెట్లుగలవారు గాని, యీ రైలయినులలో మద్రాసు సెంట్రలునుంచి ఆవడికిగాని ఆవడినుంచి మద్రాసుసెంట్రలుకుగాని ప్రయాణంచేయుటకు వీలులేదు. మెయిలు 3-వ తరగతి చార్జిని చెల్లించి ప్రయాణముచేయు 1, 2 తరగతుల ప్రయాణీకుల నౌకర్లకు యీ నిబంధన వర్తించదు.

ప్రాణరక్షణకు

భీమా

భీమాకు

హిందుస్థాన్ మ్యూచుయల్

ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

మచిలీపట్టణము

వారికి దరఖాస్తుచేయుండి!

మామూలు పురజనుల కందరికీ యుద్ధ సమయములో ప్రాణాపాయ బాధ్యత వహించగలదు.

అన్నిజిల్లాలలోను చురుకుగా పనిచేయగల యేజెంట్లు కావలెను.

వివరములకు:—

తల్లాప్రగడ రామారావు, జనరల్ మెనేజరు.



Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.